ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

సెప్టెంబరు 19, 2010

విశ్వసృష్టి ఎలా జరిగింది ?

హ్యాపీ బర్త్‌డే

(౨౦౧౦ సెప్టెంబర్ ౧౯ నుంచి ౨౦౧౦ సెప్టెంబర్ ౨౫ వరకు)

ఎన్.విశాల్‌తేజ
సెప్టెంబర్19
పద్మజ-గిరిప్రసాద్
భద్రాచలం

ఎన్.వర్షిత
సెప్టెంబర్
పద్మజ-గిరిప్రసాద్
భద్రాచలం

బైరగాని ధీరజ్
సెప్టెంబర్
అంజలికుమారి-శ్రీనివాసరావు
బాలాజీనగర్-గుంటూరు

భీష్మ బ్రాహ్మణి
సెప్టెంబర్25
కల్పన-బాలకృష్ణ
నాగర్‌కర్నూల్-మహబూబ్‌నగర్

సి.హెచ్.రాజేష్
సెప్టెంబర్22
సునీత-గోపి
మామిడికుదురు-తూ.గో

ఎం.శ్రీనివాస్
సెప్టెంబర్19
విజయలక్ష్మి-వెంకటయ్య
బాలానగర్-రంగారెడ్డి

బి.వర్షిణి
సెప్టెంబర్20
మాధవి-బి.వి.ఎన్.పద్మరాజు
శ్రీనివాసపురం-నల్గొండ

ఎన్.దీప్తి
సెప్టెంబర్19
పావని-శ్రీనివాసరాజు
పాల్వంచ-ఖమ్మం

ఆహ్వానం

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1.
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా,
బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020

మనలో మాట

యువరాజా వారి దేశాటన!

పూర్వం యువరాజు పట్టాభిషిక్తుడు కావటానికి ముందు సర్వవిద్యల్లో తర్ఫీదు పొందేవాడు. తరువాత ప్రాక్టికల్ నాలెడ్జి కోసం దేశాటనం చేసేవాడు. అతడి వెనక విదూషక పాత్ర పోషించే మంత్రి కుమారుడు తప్పనిసరిగా ఉండేవాడు. అతడి పిరికి విన్యాసాలతో యువరాజా వారి వీరకృత్యాలూ; భజన స్తోత్రాలతో భావిరాజా వారి భుజస్కంధాలూ ఎవరెస్టు శిఖరానికి ఎదిగి కనిపించేవి. దేశాటనంలో వారసుడి ధైర్యసాహసాలను, ప్రతిభాపాటవాలను వేగుల ద్వారా విని, రాజసౌధం ఉప్పొంగిపోతుండేది. వందిమాగధుల బాజా భజంత్రీలు నిర్విరామంగా మోగేవి. నవయువ, పరమవీర, ధైర్య సాహస, అసమాన, అపూర్వ ధీరోధాత్తుడిగా; అశేషజన ప్రియతమ నాయకుడిగా రాజకుమారుడి కీర్తిచంద్రికలు రాజ్యమంతటా ప్రసరించేవి. పట్టాభిషేక సమయానికి సర్వామోదయోగ్యుడైన నేతగా అతడి ప్రాభవానికి అన్ని ఏర్పాట్లూ జరిగిపోయేవి.

రాజ్యాలూ, రాచరికాలూ పోయి చాలా ఏళ్లు గడిచిపోయినా- ఇప్పుడు అలాంటి దృశ్యాలు భారతీయ యవనికలను వదిలిపోలేదు. ఆ వరుసలో ఇప్పుడు వారసత్వ హక్కు కింద ప్రధాని పదవిని అందుకోవటానికి సోనియాగాంధీ-రాజీవ్‌గాంధీల పుత్రరత్నం రాహుల్‌గాంధీ దేశాటనం మొదలెట్టాడు. ఇంతటి గుణసంపన్నుడూ, జన బాంధవుడూ ఇంకెవరూ లేరన్న వీర లెవెల్లో వందిమాగధులు బాజామంత్రం అందుకున్నారు. ఉత్తరప్రదేశం, కళింగ, వంగ రాజ్యాల్లో యువరాజా పర్యటన సిద్ధంచేసిన స్క్రిప్టుకు అనుగుణంగా సాగుతోంది.

అధిష్టానం పెద్దలకు ఇన్నాళ్లూ కనపడని సమస్యలు ఈ యువకుమారుడికి ఇప్పుడే కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లోని అతిరథ మహారథులు చేయలేని పనులను యువరాజా వారు చేసేస్తున్నారు. జనంతో కలిసిపోవడం, కూలీలతో కలిసి మట్టి మోయడం, తల నిమురుతూ మాట్లాడడం, సైనికుడిలా పోరాడతానంటూ బీరాలు పలకడం, ఎర్రజెండాపై నోరు పారేసుకోవడం... ఇలాంటి దృశ్యాలు ఒకటా? రెండా? అంతా స్క్రిప్టు ప్రకారమే నడుస్తోంది.

అయితే... ఒరిస్సా అడవుల్లో, విశాఖ మన్యంలో గిరిజనులపై యుద్ధం ప్రకటించింది ఎవరు? సైనికావతారం ఎత్తిన రాహుల్ గిరిజనుల పక్షాన ఎవరిపై పోరాడతారు? నాటకం కోసమైనా 'వేదాంతం' ముగించారు సరే... మరి విశాఖలో బాక్సైట్ సంగతేమిటి? బళ్లారి, బయ్యారం, అనంతపురం గనుల మాటేమిటి? యువరాజావారు గప్‌చిప్‌గా వున్నారెందుకు? బలవంతపు సెజ్‌లూ, థర్మల్ పవరు ప్లాంట్ల మాటేమిటి? ఆయన తుడుస్తున్న కన్నీళ్లకు, చలించిపోతున్న బాధలకు కారణం ఎవరు? ఆ విధానాలూ, ప్రయోగాలూ ఎవరి మస్తిష్కంలోవి? వంగరాజ్యంలో ఎర్రజెండా ముందు కుప్పిగంతులు వేయడం ఎవరి ప్రాపకం కోసం?

ఈ నటనా చాతుర్యానికి ప్రదానం చేయాల్సింది ప్రధాని పదవి కాదు, ఓ ఆస్కార్ అవార్డు బెస్ట్! అమెరికా సిఫార్సు కోసం సోనియా, మన్మోహన్ ఆ దిశగా ట్రై చేస్తే బెటర్!

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
తెల్సా	...	7
సినిమా కబుర్లు	...	8
చూద్దామా	...	10
రుచి	...	11
అట్టమీది కథ	...	14
కథ	...	18
వికాసం	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

నను నడిపించిన ఏకేజీ

తెలుసుకుందామా ... 12

వీర తెలంగాణా పోరాట గాథలు

లైట్ తీస్కో ... 20

సుబ్బారావూ... సెల్‌ఫోనూ...



మతసామరస్యం 'రుచి' చూశాం

ఈసారి వినాయక చవితి, రంజాన్ ఒకే రోజు రావడం యాదృచ్ఛికం. కానీ దానికంటే ముందే రుచి పేజీలో సగం వినాయకునికి ప్రియమైన ఉండ్రాళ్ళు, కుడుములను... సగం ముస్లిం సోదరులకు ఇష్టమైన బిర్యానీ, షీర్ ఖుర్మా తయారీ ఇచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. రెండు మతాల వారికి సమస్థానం కల్పించిన స్నేహకు అభినందనలు. ఈ విధంగా వంటల పేజీలో కూడా మతసామరస్యాన్ని కనబరచడం హేట్సాఫ్. అలాగే ఈవారం 'చిన్నారులు చిన్నపనులు' చాలా బావుంది. నిజంగానే చిన్ని చిన్ని పనులను వారిని చేయనివ్వాలి. పద్నాలుగేళ్లకే 6.9 అడుగుల అమ్మాయేంటండీ బాబూ....అయినా అన్నీ బావుంటేనే. ఏది తేడా అయినా మనిషి కష్టాలు అన్నీ ఇన్నీ కావు.

మమతారాణి, బన్నీ, మెదక్.

అంతర్జాలంలో అమ్మ భాష బావుంది

5-9-10 ఆదివారం కవర్ స్టోరీ 'అంతర్జాలంలో తెలుగు తోవ' చాలా ప్రముఖ్యత సంతరించుకున్నది. అనేకమంది తెలుగు భాష గొప్పదనం గురించి మాత్రమే చెప్పారు. మాతృభాషను కాపాడుకోవడానికి అంతర్జాల వేదికగా అనేక పరిశోధనలు జరిగాయి. జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే యూనికోడ్ ఆవిర్భవించింది. తెలుగు భాషాభివృద్ధి అటు అధికార ఇటు అనధికార రాతకోతల్లోను అటు సాంకేతికంగా అభివృద్ధి దిశగా పయనించాలని కోరుకుందాం. స్ఫూర్తి శీర్షికన భావాలను మలచిన మావో రచనలు వ్యాసం బాగుంది. మావో మిలట్రీ రచనలు కమ్యూనిస్టు ఉద్యమంలో మైలురాళ్లు.

టి.శ్రీరామ్మూర్తి, గాజువాక.

ఏం వింతలో ఏమో!

ఈవారం వింత హోటళ్ల గురించి ఇచ్చారు. చదివి ఆశ్చర్యపోయాం. అసలు ఇలాంటి హోటళ్లు కూడా వుంటాయా అనిపించింది. అయినా పుర్రెకో బుద్ధి కాకపోతే ఆ టాయిలెట్ హోటలేంటండీ బాబూ.. చూడ్డానికే అసహ్యంగా అనిపించింది. ఇంక జైలు రెస్టారెంట్లు. చేతి జిల కాకపోతే వస్తువులు పగలకొట్టడమెందుకు? దానికి నష్టపరిహారం చెల్లించడమెందుకు? కానీ ఇలాంటి పిచ్చి ఐడియాలు కూడా వస్తాయని తెలియచేసినందుకు స్నేహకు అభినందనలు.

పి. రామారావు, అద్దంకి.

చావెజ్ స్ఫూర్తి అందరిదీ

హ్యూగో చావెజ్ తను చదివిన పుస్తకాల్లోంచి పొందిన స్ఫూర్తి గురించి చక్కగా ఇచ్చారు. నిజంగా మావో నుంచి ఆయన పొందిన ప్రేరణ అంతా ఇంతా కాదనిపిస్తోంది. ఆయన అనుభవాలు ఒక్కోటి చదువుతోంటే పాఠకులు కూడా ప్రేరణ పొందేలా వున్నాయి. ఇందులో తన భావాలను మావో రచనలు ఎలా మలిచాయో చాలా వివరంగా ఇచ్చారు.

జె.పాండురంగారావు, కోటివానిపాలెం.

కదిలించిన కవిత

ఈ వారం 'నేను అలాగే వున్నాను' కవిత చదివి కదిలిపోయాను. కాసేపు ఆలోచించాక నిజమే కదా. కార్మికుడు అప్పటికి ఇప్పటికి అలాగే వున్నాడు కదా అనిపించింది. నాడు రాజుల కాలం నుంచి నేడు మన సొంత పాలకుల వరకు కార్మికుల బతుకుల్లో వచ్చిన మార్పేమీ కనిపించదు. ఇంత మంచి కవితను అందించిన అడిగోపులకు అభినందనలు. అలాగే టీచర్స్‌డే సందర్భంగా ఇచ్చిన 'గురుదేవులు, పిడికిట్లో రంగు, మేధావి' కవితలు కూడా బావున్నాయి.

మాధవరావు, మంచిర్యాల.

కామెడీగా ఏదైనా ...!

స్నేహలో వస్తున్న కథలు,



అంశాలు బావుంటున్నాయి. ఈవారం వింత హోటళ్ల గురించి చదివి తెగ నవ్వుకున్నాం. చావెజ్ స్ఫూర్తి మాకూ స్ఫూర్తిదాయకమే. 'అంతర్జాలంలో తెలుగుతోవ' కథనం బావుంది. 'చిన్నరులు...చిన్నిపనులు' వాస్తవంగా వుంది. అమ్మ చచ్చిపోతే...కథ పేరు చూసి మొదట ఇంత భారంగా పెట్టారేంటబ్బా అనుకున్నాం. పుస్తకం మొత్తం చదివాక కూడా ఆ కథ మాత్రం చదవాలనిపించలా. కానీ తర్వాత మనసాగక అందులో ఏముందో చూద్దామని చదివాను. నిజంగా కళ్లు చెమర్చాయి. తన దగ్గర డబ్బులున్నప్పుడే తల్లి చనిపోతే బావుండు. తర్వాతైతే ఆమె దహన సంస్కారాలకు డబ్బుండదని ప్రధాన పాత్ర బాధపడడం చూచి నేనూ బాధపడ్డాను. జోక్స్ ఇంకొంచెం నవ్విస్తే బావుంటుంది. కానీ కామెడీగా...తమాషాగా...నవ్వించేటట వంటివి కొత్తవేవైనా పెట్టొచ్చుకదా...

ఎం.శ్రావణి, రాంనగర్.

★

త్వరలో సీరియల్

పాఠకులకో శుభవార్త. త్వరలో...అతి త్వరలో మీకోసం వియత్నాం వీరుడు 'ఎన్‌గుయాన్ వాన్‌ట్రాయ్' వీరగాథను సీరియల్‌గా ఇస్తున్నాం. నాలుగు దశాబ్దాల కిందట ప్రగతిశీల వాదులను ఉర్రూతలూపిన నవల ఇది. వియత్నాం వీరుల సాహస స్ఫూర్తికి, విప్లవదీప్తికి ప్రతీకగా యువతీయువకులు దీన్ని చదివి ఉత్తేజపడ్డారు. అంతటి స్ఫూర్తిదాయక గాథను ప్రజాశక్తి పాఠకులు కూడా చదివి ఉత్తేజితులవ్వాలని ఆశిస్తూ...

ఎడిటర్, ప్రజాశక్తి.

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేదైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:

కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:
0-9789099589
హలో: 044-42121947

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.**1000/-**లకు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.**1000/-**లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 600 017.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ మరియు ఫ్రీ మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: | | | | | | |

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** D.No.2-6-286, C.V.R.N Road, Near:Inspection Bunglow. **Cell:**9392417745, 9030455603. ● **SURYAPET:**Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:**9392417745, 90304 55603. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478.● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502.**Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road,**Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384.● **KURNOOL:** **Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

కె.వి.ఆర్ ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు **93466 54210** నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.



- డి. ఆర్. కె. రెడ్డి,
బీమా ఉద్యోగ సంఘనాయకులు,
అనువాదకులు.

నేను నడిపించిన ఏకేజీ

కర్నూలు ఎల్.ఐ.సి (జీవిత బీమా సంస్థ)లో ఉద్యోగం చేస్తూ కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలు ఏర్పడ్డాయి. పార్టీ సమావేశాల్లో పాల్గొంటూ వుండేవాడిని. అక్కడ "కాగడా బుక్‌హౌస్" అనే పుస్తకాల షాపు వుండేది. దాన్లో కమ్యూనిస్టు సాహిత్యం అమ్మేవారు. తెలకపల్లి నరసింహయ్య, నీలం రామచంద్రయ్య, చంద్ర పుల్లారెడ్డి లాంటి జిల్లా పార్టీ నాయకులు అక్కడ పరిచయమయ్యారు. అయితే ఆ తర్వాత నీలం రామచంద్రయ్య, చంద్ర పుల్లారెడ్డి ఉగ్రవాద రాజకీయాలలోకి వెళ్లిపోయారు. రామచంద్రయ్యను పోలీసులు కాల్చి చంపారు. నేను 1965లో హైదరాబాదుకు బదిలీ చేయించుకొని వచ్చాను. అప్పుడు నేను గమనించినదేమంటే యూనియన్ సభ్యులలో వర్గపోరాటంపై అవగాహన అలా వుంచి కనీసం ఉద్యోగుల సమస్యలపై కూడా యూనియన్ స్పందించకపోవడం నాకు ఆశ్చర్యమేసింది. ఇక్కడకొచ్చిన సంవత్సరంలోనే నేను యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాను. సమస్యలను వివరించి ఉద్యోగులలో చైతన్యం కలిగించి పోరాట మార్గం చేపట్టేటట్లు చేశాను. మా సంస్థలో ఆటోమేషన్ యంత్రాలను ప్రవేశపెట్టే ప్రయత్నానికి వ్యతిరేకంగా దేశం మొత్తంపై ఉద్యోగులు సుదీర్ఘ పోరాటం చేశారు. అంతిమంగా విజయం సాధించాము. ఆ పోరాటంలో ఉద్యోగుల పోరాట పటిమ పెరిగింది.



1972 లో కామ్రేడ్ ఎ.కె. గోపాలన్ రైతుకూలీ సమీకరణ కోసం హైదరాబాద్ వచ్చారు. మేము మధ్యాహ్నం గేట్ మీటింగ్ ఏర్పాటుచేసి గోపాలన్‌ను ఆహ్వానించాం. ఆయన అర్ధగంటసేపు మాట్లాడి దోపిడీ వర్గాలు పీడిత జనావళిని దోచుకొనే విధానం, ప్రభుత్వ అవినీతి అక్రమాలను వివరించి కార్మిక, ఉద్యోగ సంఘాలు సంఘటితమై వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చి ఉద్యోగులలో వుత్సాహాన్ని నింపారు.

ఈ నేపథ్యంలో 1974లో ప్రచురింపబడిన గోపాలన్ "ప్రజాసేవలో నా అనుభవాలు" అనే పుస్తకాన్ని కర్నూలు కాగడా బుక్‌హౌస్ నుండి తెప్పించి చదివాను. ఆయన అనుభవించిన కష్టాలు ఆయన పోరాట పటిమ, కార్యదీక్ష, పట్టుదల నాకు ఎంతో ఉత్సాహాన్ని స్ఫూర్తిని ఇచ్చాయి. విప్లవ పోరాట వీరునిగా ఉన్నతమైన పార్లమెంటేరియన్‌గా ఆయన చేసిన కృషి మరువలేనిది.

ఆంగ్లేయుల పాలనలో కాంగ్రెస్, ఆ తర్వాత కేరళ సోషలిస్టుపార్టీ నేతగా పని చేశారు. కామ్రేడ్స్ క్రిష్ణపిళ్లై, నంబూద్రిపాద్ తదితర నేతల సమావేశంలో కేరళ సోషలిస్టు పార్టీని కమ్యూనిస్టు పార్టీ శాఖగా పని చేయాలని నిర్ణయం జరిగింది. 1940లో నాయకులంతా రహస్య జీవితానికి వెళ్లారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేసినా, గోపాలన్‌ను జైలులోనే వుంచారు.

"చట్టబద్ధంగా ఏర్పడిన బ్రిటిష్ ఇండియా దేశపు చక్రవర్తికి వ్యతిరేకంగా శతృభావాన్ని కల్పించినందుకుగాను, నన్ను విచారిస్తున్నందుకు నాకు గర్వకారణంగా వుంది. ఈ దేశంలోని స్వాతంత్ర్య కాముకులందరూ, ఆది నుండి స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపిన నెహ్రూ గాంధీ తదితర నాయకులందరూ చక్రవర్తి ప్రభుత్వంపై శతృభావాన్ని కల్పించటానికే ప్రయత్నించారు. నాతో పాటు అదే నేరం చేసిన అనేక మంది మంత్రులు, గవర్నర్లు అయ్యారు..." అంటూ దోషిగా నిలబడ్డ గోపాలన్ కోర్టులో ప్రకటన చేశారు. దీనికి ప్రతిస్పందిస్తూ కేరళ అంతటా సెప్టెంబర్ 16 న ఆందోళనలు చెలరేగాయి. అనేక చోట్ల నిరసన ప్రదర్శనలలో కాంగ్రెస్‌వాదులు కూడా పాల్గొన్నారు.

అది చదివిన తర్వాత నా మనస్సు ఉద్వేగానికి లోనైంది. ఆరోజు సాయంత్రం మా

1972 లో కామ్రేడ్ ఎ.కె. గోపాలన్ రైతుకూలీ సమీకరణ కోసం హైదరాబాద్ వచ్చారు. మేము మధ్యాహ్నం గేట్ మీటింగ్ ఏర్పాటుచేసి గోపాలన్‌ను ఆహ్వానించాం. ఆయన అర్ధగంటసేపు మాట్లాడి దోపిడీ వర్గాలు పీడిత జనావళిని దోచుకొనే విధానం, ప్రభుత్వ అవినీతి అక్రమాలను వివరించి కార్మిక, ఉద్యోగ సంఘాలు సంఘటితమై వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చి ఉద్యోగులలో వుత్సాహాన్ని నింపారు.

ఈ నేపథ్యంలో 1974లో ప్రచురింపబడిన గోపాలన్ "ప్రజాసేవలో నా అనుభవాలు" అనే పుస్తకాన్ని కర్నూలు కాగడా బుక్‌హౌస్ నుండి తెప్పించి చదివాను. ఆయన అనుభవించిన కష్టాలు ఆయన పోరాట పటిమ, కార్యదీక్ష, పట్టుదల నాకు ఎంతో ఉత్సాహాన్ని స్ఫూర్తిని ఇచ్చాయి. విప్లవ పోరాట వీరునిగా ఉన్నతమైన పార్లమెంటేరియన్‌గా ఆయన చేసిన కృషి మరువలేనిది.

ఆంగ్లేయుల పాలనలో కాంగ్రెస్, ఆ తర్వాత కేరళ సోషలిస్టుపార్టీ నేతగా పని చేశారు. కామ్రేడ్స్ క్రిష్ణపిళ్లై, నంబూద్రిపాద్ తదితర నేతల సమావేశంలో కేరళ సోషలిస్టు పార్టీని కమ్యూనిస్టు పార్టీ శాఖగా పని చేయాలని నిర్ణయం జరిగింది. 1940లో నాయకులంతా రహస్య జీవితానికి వెళ్లారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేసినా, గోపాలన్‌ను జైలులోనే వుంచారు.

ఆఫీసులో వున్న సానుభూతిపరులను సమావేశపరచి దానిపై చర్చించాము. ఈ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావించాము. బ్రిటిష్ సామ్రాజ్యవాద అడుగుజాడలలోనే మన ప్రభుత్వం నడుస్తూ వుందని స్పష్టమైంది. దాంతో అందరూ ఏకీభవించారు.

1951లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఒక్క అవకాశమిచ్చి చూడాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది. ఆ ఎన్నికల్లో కన్ననూర్ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి గోపాలన్ దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచారు. 1952 జనవరిలో జరిగిన జనరల్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ ఐక్య సంఘటనకు 31 స్థానాలు రాష్ట్ర శాసన సభలలో 239 స్థానాలు గెలుచుకొని దేశంలో రెండవ స్థానాన్ని సంపాదించింది.

కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం ఎంతో సమంజసమైందని నేను అభిప్రాయ పడ్డాను. విప్లవ కమ్యూనిస్టు పార్టీగా తెలంగాణా సాయుధ పోరాటం దున్నేవానికే భూమి అనే నినాదంతో పేదలకు భూపంపకం చేసింది. పోరాట విరమణ తర్వాత భూస్వాములు తిరిగి తమ భూములు స్వాధీనం చేసుకున్నారు. ఆ పోరాటంలో వేలాది మంది చనిపోయారు. పోలీసుల కాల్పుల్లో ఎందరో పోరాట వీరులు అమరులయ్యారు. ఆ సమయంలో పార్టీ నాయకత్వం ఆయుధాలను త్యజించి పార్లమెంటరీ పోరాటానికి సిద్ధమైంది. 1952 ఎన్నికల్లో ఆంధ్ర తెలంగాణా రెండు ప్రాంతాల్లో 237 శాసన సభ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ దాని సానుభూతిపరులు 85 స్థానాల్లో నెగ్గగా, కాంగ్రెస్ 84 స్థానాలను గెలుచుకుంది. లోక్‌సభకు కమ్యూనిస్టు పార్టీ 16 స్థానాలు కైవశం చేసుకుంటే కాంగ్రెస్ 13 స్థానాల్లో మాత్రమే గెలిచింది.

1957 ఎన్నికల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో, కమ్యూనిస్టు పార్టీ దాన్ని బలపరిచిన స్వతంత్రులతో కలిసి మెజారిటీ సాధించింది. కామ్రేడ్ ఇ.యం.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడింది. ఆ ప్రభుత్వం భూసంస్కరణలు చేపట్టటంతో కేంద్ర ప్రభుత్వం దాన్ని బర్తరఫ్ చేసింది.

కమ్యూనిస్టు పార్టీ చీలిపోయిన తర్వాత 1964 నవంబర్ 7వ తేదీన కలకత్తాలో పార్టీ మహాసభ జరిగింది. దేశమంతటి నుండి లక్షలాది జనం అక్కడి బహిరంగ సభకు హాజరయ్యారు. "మేమే నిజమైన కమ్యూనిస్టులం. మాదే నిజమైన కమ్యూనిస్టు పార్టీ" అంటూ కామ్రేడ్ బసవపున్నయ్య సభలో జైజై నినాదాల మధ్య ప్రకటించాడు.

1962 డాంగే ముఠా వర్గపోరాటాన్ని పార్టీ నిర్మాణ సూత్రాలను గాలికెగరేసింది. జాతీయ రక్షణ పేరిట వెయ్యి మంది పార్టీ సభ్యులను నిర్బంధించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆయన సుతరామూ ఒప్పుకోలేదు. తమ పంథాను అనుసరించని పార్టీ యూనిట్లపై చర్య తీసుకునేందుకు సైతం ప్రయత్నించారు. 1963 ప్రారంభం నాటికి కామ్రేడ్స్ సుందరయ్య జ్యోతిబసు, సూర్జిత్‌లు పార్టీ కార్యదర్శి వర్గం నుండి రాజీనామా చేశారు. ఆ తర్వాత నాయకులందరినీ అరెస్టు చేయడం జరిగింది.

1966 లో కేరళలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 133 స్థానాలకు పోటీ చేసి కేవలం 9 స్థానాలే గెలుచుకుంది. మార్క్సిస్టు పార్టీ 59 స్థానాలకు పోటీ చేసి 53 స్థానాలు గెలుచుకుంది. ఇ.ఎమ్.ఎస్. ముఖ్య మంత్రిగా ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడింది.

1949లో గోపాలన్‌ను కడలూరు జైలుకు మార్చారు. అక్కడ మూడు సంవత్సరాల పాటు ఆంధ్ర కామ్రేడ్స్‌తో గడిపాడు. ఎక్కడెక్కడోవున్న ఆంధ్ర తెలంగాణా డిటెన్యూలందరినీ ప్రభుత్వం అక్కడికి తరలించింది.400 మందికి పైగా వున్న తెలుగు వాళ్లతో ఆ జైలు నిండిపోయింది. కామ్రేడ్స్ గోపాలన్, వెంకట్రామన్‌లు అందరితో కలిసి మెలిసి వుండేవారు. మోటూరు హనుమంత రావుకూడా వారిలో ఒకరు. గోపాలన్ అక్కడే తెలుగు నేర్చుకొన్నారు.

నాలుగు దశాబ్దాలపాటు స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం కోసం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ, ప్రజాపోరాటాల్లో ప్రజల నుండే నేర్చుకోవాలనే తపన ఆయనకుండేది. "విప్లవం, సోషలిజం మార్గాన ఒకానొక రోజు నిర్ణయాత్మకంగా పురోగమించగలిగే కోటానుకోట్లు నా దేశ ప్రజల చరిత్రలో ఒక భాగమే నా జీవిత చరిత్రకూడా" అంటూ గోపాలన్ తన పుస్తకం ముగింపు వ్యాఖ్యలు పలికాడు. ఆ ధన్యజీవి 1977లో తనువు చాలించాడు.

అలాంటి గోపాలన్ పోరాట జీవితమే నాకు స్ఫూర్తిదాయకమైంది. కార్మిక ఉద్యోగుల ఐక్య పోరాటాలకు నా వంతు నా కృషి చేయాలనే నిశ్చయంతో పని చేయాలనుకున్నాను. చేశాను. అప్పుడు నాకు సలహాలిస్తూ కామ్రేడ్ నండూరి ప్రసాదరావు, సి.ఐ.టి.యు తోడ్పాటు నాకెంతో వుంది. ఆ ఉత్సాహం, స్ఫూర్తితో ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వం స్థబింప చేయటంతో కామ్రేడ్ నండూరి సలహా మేరకు ఇతర కార్మిక సంఘ నాయకులతో సంప్రదించి "ఆంధ్ర ప్రదేశ్ వేతన స్థంభన వ్యతిరేక పోరాట సమితి" ని ఏర్పాటు చేశాను. దానికి నండూరి ప్రసాదరావు అధ్యక్షుడుగా నేను కన్వీనర్‌గా ఎన్నికయ్యాం.

ఆ సంస్థ మొట్ట మొదటి జనరల్ బాడీ సమావేశం 1973 నవంబర్ 3న హైదరాబాద్‌లో జరిగింది. రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 300 వరకు ప్రతినిధులు హాజరయ్యారు. ఆ

అలాంటి గోపాలన్ పోరాట జీవితమే నాకు స్ఫూర్తిదాయకమైంది. కార్మిక ఉద్యోగుల ఐక్య పోరాటాలకు నా వంతు నా కృషి చేయాలనే నిశ్చయంతో పని చేయాలనుకున్నాను. చేశాను. అప్పుడు నాకు సలహాలిస్తూ కామ్రేడ్ నండూరి ప్రసాదరావు, సి.ఐ.టి.యు తోడ్పాటు నాకెంతో వుంది. ఆ ఉత్సాహం, స్ఫూర్తితో ఉద్యోగుల వేతనాలను ప్రభుత్వం స్థబింప చేయటంతో కామ్రేడ్ నండూరి సలహా మేరకు ఇతర కార్మిక సంఘ నాయకులతో సంప్రదించి "ఆంధ్ర ప్రదేశ్ వేతన స్థంభన వ్యతిరేక పోరాట సమితి" ని ఏర్పాటు చేశాను. దానికి నండూరి ప్రసాదరావు అధ్యక్షుడుగా నేను కన్వీనర్‌గా ఎన్నికయ్యాం.

ఆ సంస్థ మొట్ట మొదటి జనరల్ బాడీ సమావేశం 1973 నవంబర్ 3న హైదరాబాద్‌లో జరిగింది. రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 300 వరకు ప్రతినిధులు హాజరయ్యారు.

సదస్సు నిర్ణయం మేరకు నేను చాలా జిల్లా కేంద్రాలలో పర్యటించి జిల్లా సదస్సులను నిర్వహించాను. 1975లో ఇందిరాగాంధీ దేశమంతటా ఎమర్జెన్సీని ప్రకటించింది. మా కార్యక్రమాల్లో స్థబ్ధత ఏర్పడింది.

తర్వాతి చరిత్ర అనేక మలుపులు చూసింది. నా ఉద్యోగ విరమణ తర్వాత అనువాదాలు చేయడంలోనూ ఏకేజీ స్ఫూర్తి ఉపకరించింది.

★

కవిత్వమ్

ఓంకారాలు

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible] కొరవడిన దేహాలు మూడు నాలుగు
పక్కనే తెలుగు రాని తీర్పరి
కింద అన్నెంపున్నెం ఎరుగని
బాల 'జయమాలిను'లు
ఎదురుగా
కెమెరా కోసం చిందు వేసే బాపతు గుంపు
ముందు వరుసలో
అమ్మానాన్నల వేషంలో
ఆడామగా జంటలు
ఉత్కంఠగా వెర్రిగా

స్టార్ట్ మ్యూజిక్
సినిమా బూతుల ఆటలపాటల
ఎంగిలి మెతుకుల అనుకరణలు
ముక్కుపచ్చలారని పాలబుగ్గలతో
సిగ్గేలేని ఎగిరింతలు
ప్రపంచ సంస్కారం సిగ్గుపడేలా

పలకాబలపం
పట్టవలసిన చేతులతో



ఊపులతూపుల అట్టహాసాలు
అక్షరాలు పలకవలసిన నోటితో
ఎస్సెమ్మెస్ అడుక్కోడాలు

అరుపులు కేకలు
ఆవేశాలు ఆగ్రహాలు
ఏడుపులు పెడబొబ్బలు
తెలుగు ఇంగ్లీషు కాని భాషా దారిద్ర్యం
సూపర్‌వేటివ్ డిగ్రీ పొగడ్తలు
గాలికి తుంగ పోచలు నేలకు వంగినట్లు
థ్యాంకూ అక్కా థ్యాంక్యూ తాతయ్యాలు
థ్యాంక్యూల కోసం పొగడ్తలా?
పొగడ్తల కోసం థ్యాంక్యూలా?

బూతుకు పట్టాభిషేకం
అమ్మానాన్నల కళ్ళల్లో పారవశ్యం

నాగరికతా! నువ్వు నువ్వేనా?
సంస్కారమా! నువ్వు చచ్చావా? నిన్ను చంపరా?
కసురు పిందెలతో కామనృత్యాలా?
లేతమొలకలతో ముదురు ఆటలా
బిడ్డల గన్నా తల్లుల్లారా!
ఆవేశపడకండి, ఆలోచించండి.

మీ బిడ్డల్ని
అనేకానేక ఓంకార్ల పెట్టుబడి తీగలకు
పందిరి గుంజలుగా నాటకండి
ప్రచారం ముళ్ళతీగలమీద
మీ బిడ్డల్ని
చిల్లులు పడ్డ గుడ్డలుగా ఆరేయకండి
కీర్తికాంక్షా పాచిబండల మీంచి
మీ బిడ్డల్ని
తోసి పాతాళానికి నెట్టకండి

ప్రపంచీకరణ ప్రాపగండా బూజును
మీ బిడ్డల ముఖాలకు పూయకండి
మట్టి మనుషులున్న దేశం మనది
మట్టి పాటలు పాడదాం
చెమట నదులు పారే నేల మనది
చెమట ఆటలు ఆడదాం.
మన జనం ఢీంకారంతో
ఓంకారాటల ఓటికుండల్ని
పగలగొడదాం రండి.

- రాచపాళెం

అగ్ని పునీత

మోముపై ఆ చిరునవ్వు
ఆమె మనసు నుండి వచ్చింది కాదు
మేను నుండి వచ్చిందే!
పేదరికం పెనుతుఫానై
జీవితాన్ని కొన ఊపిరితో విసిరేస్తే
పసి పిల్లలతో రోడ్డున పడి
విగతజీవి అయింది.
ఆధారం కోసం ఏ దారిన వెతికినా
మగమృగాల విషపు చూపులు
శరీరాన్ని నమిలేస్తుంటే
ఏ దిక్కూలేక తప్పనిసరై
తీసుకున్న నిర్ణయమిది!
ఏ మృగానికో బలైపోయేకంటే
తనువునే ఆదాయ కేంద్రంగా చేసి
జీవన సమరం సాగించాలని!
అప్పటినుండి
నిశిరాత్రులు కసిరాత్రులై
బస్టాండు, రైల్వేస్టేషన్

పార్కు, బజారు
అన్నీ తన నివాసాలైనాయి!
బతుకును వికర్షిస్తూ
విటులను ఆకర్షించడం వృత్తి అయింది.

తనువు అమ్ముడైన ప్రతీసారీ
ఒంటిపై కిరోసిన్ పోసుకొని
అంటించుకున్నట్లేనని భావిస్తుంది!
ఆ ఓర్పు వెనకాల
పాలడబ్బాల కేకలున్నాయి
గోరుముద్దల స్పర్శలున్నాయి
విటుల కోసం వేటకొచ్చినప్పుడు
పోలీసోళ్ళ లాఠీకి చిక్కకుండా
నక్కినక్కి తిరుగుతుంది
ఖర్మకాలి దొరికిపోతే
జైలు ఊచలు పట్టుకొని
వెక్కివెక్కి ఏడుస్తుంది
మరోవైపు తనువు పుండై కుళ్ళిపోతుంటే
డాక్టర్ల చుట్టూ
బతికున్న శవమై
అగ్నివస్త్రం కప్పుకుంటూ
తిరుగుతూనే ఉంటుంది.

- పి.లక్ష్మణ్‌రావ్

కరువు కథలు చెప్పే చెట్లు

చచ్చిపోయిన వృక్షాలు కథలు చెప్తాయి! ఏంటీ నమ్మశక్యంగా లేదా? కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలం పరిశోధకులు ఈ విషయాన్నే చెప్తున్నారు. వృక్షాల మొదళ్లను నరికితే వలయాలు కన్పిస్తాయి. ఆ రింగులు చరిత్రను నమోదు చేస్తాయి. ఆ చెట్టు పుట్టి పెరిగిన వాతావరణంలో వచ్చిన మార్పులను అవి చక్కగా చెప్తాయి. గతంలో వచ్చిన వరదలు, కరువులు, వర్షాలు, వర్షాలలో వచ్చిన తేడాల గురించిన పూర్తి సమాచారాన్ని తమలో నిక్షిప్తం చేసుకుంటాయి. కేరళ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధక బృందం 75 సంవత్సరాల వయసున్న వంద వృక్షాల నమూనాలను సేకరించి పరిశోధించారు. చెట్ల మొదళ్లలో వున్న వలయాల లోపల రకరకాల రంగులుంటాయి. ఒక్కోటి నిండు, ఒక్కోటి పల్చటి రంగులో వుంటాయి. కొన్ని రింగులు పెద్దగా, కొన్ని చిన్నగా వుంటాయి. పెద్దగా వున్న వలయాలు చెట్టుకు అందిన నీరు, సూర్యరశ్మి, ఆహారాన్ని బట్టి ఏర్పడతాయి. రోగాలు సోకినప్పుడు, నీరు-పోషకాహారం లభించనప్పుడు, కరువు సంభవించినప్పుడు చిన్న వలయాలు తయారౌతాయి. పైగా వృక్షం వయసును కూడా ఈ వలయాలను బట్టే తెలుసుకోవచ్చు. సంవత్సరానికో నూతన వలయం ఏర్పడుతూ వుంటుంది. చెట్టు మొదలులో ఎన్ని వలయాలుంటే చెట్టుకు అన్ని సంవత్సరాలు.





బుల్లి కలం

మీరు ఎన్నో రకాల పెన్నులు వాడి వుంటారు. కానీ ఇలాంటి పెన్నుతో రాశారా ఎప్పుడైనా! లేదా? అసలు ఇప్పుడే తొలిసారిగా చూస్తున్నారా? ఇంతకీ ఈ పెన్ను పొడవు ఎంతనుకుంటున్నారు? ఎంతా! సింపుల్‌గా 3.5 సెంటీమీటర్లే. బరువు వచ్చి 1.7 గ్రాములు. 14 క్యారట్ల బంగారంతో చేశారు. దీన్ని చేసింది ఎవరంటే... రాజమండ్రికి చెందిన కె.వి. రమణమూర్తి. ఈ తాతగారికి 68 ఏళ్లు. ఇంత బుల్లి కలాన్ని తయారుచేసినందుకు గాను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్నది ఆయన కోరిక. ఇంతకీ రమణమూర్తిగారు ఎవరనుకుంటున్నారు? మన దేశంలోనే మొదటిసారిగా స్వదేశీ పెన్నులను తయారుచేసిన 'రత్నం పెన్స్'కు సారథి వారే. స్వతంత్ర సంగ్రామ సమయంలో విదేశీ పెన్నులకు బదులుగా స్వదేశీ పెన్నులను రూపొందించింది రత్నం పెన్స్ అధినేత కె.వి.రత్నంగారే. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, ఇందిరాగాంధీ, వి.వి.గిరి వంటి ప్రముఖులు అప్పట్లో ఈ పెన్నులనే వాడారు. విదేశీ వస్తువులను బహిష్కరించమని పిలుపునిచ్చినప్పుడు కె.వి.రత్నంగారు స్వదేశీ పెన్నులు రూపొందించారట. ఇది ఫ్లాష్‌బ్యాక్. ప్రస్తుతానికొస్తే... రమణమూర్తిగారికి అంత చిన్న పెన్ను చేయాలని ఎందుకనిపించింది? మనం స్వాతంత్ర్యం సాధించుకొని 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏదైనా చేయాలనిపించింది. అందుకే బుల్లి పెన్ను తయారుచేసి మన దేశంలోనే కాక విదేశాల్లోనూ గుర్తింపు పొందాలనుకుంటున్నారాయన.

తెలుసా!



కోట్లు పలికే బుడతడి బొమ్మలు

చూశారుగా చంకలో బొమ్మను పెట్టుకొన్న కుర్రాడిని. పేరు విలియమ్‌సన్. వయసు 8 సంవత్సరాలు. అన్నట్టు ఈ బ్రిటన్ బుడ్డోడి చేతిలో వున్న ఆర్ట్ తను గీసిందే. మరీ అంతగా హతాశులవమాకండి. ఇంకా చెప్పుకోవాల్సినవి చాలా వున్నాయి. అవన్నీ చెప్తే ఇంక తెరిచిన నోరు తెరిచినట్టే వుంచేస్తారు. ఇప్పుడీ బుడతడి గురించి తెలియని వారు బ్రిటన్‌లో లేరు. తను గీసిన 33 చిత్రాలను ఈ మధ్య ప్రదర్శనకు పెడితే కేవలం అర్ధగంటలో వేడివేడి బజ్జీల్లా కొనేశారంట. అది సరే! ఆ బొమ్మలు అమ్మగా వచ్చిన డబ్బెంతో తెల్సా! అక్షరాలా ఒక కోటీ పదిలక్షల ఎనభై రెండు వేల ఏడువందల ఎనభై రూపాయలు. అంత ధరకు అమ్ముడుపోయాయంటేనే ఈ పిడుగు ఎలాంటి బొమ్మలు వేస్తాడో తెల్సిపోతోంది. మొదట అందరిపిల్లల్లానే వుండేవాడు విలియమ్‌సన్. పెద్దవాళ్ల బొమ్మలేసిస్తే చూసి గీసేవాడు. తర్వాత్తర్వాత తనే సొంతంగా చూసిన దాన్ని చూసినట్టే గీయడం మొదలెట్టాడు. దాంతో అమ్మానాన్నా తనను ఒక ఆర్ట్ స్కూల్లో చేర్పించారు. అప్పటినుంచి తను గీసే బొమ్మలు చూడ్డానికి రెండు కళ్లూ చాలట్లా. ఇప్పటికి మూడు సార్లు బొమ్మల ప్రదర్శన పెట్టి వాటిని అమ్మేడు. విలియమ్‌సన్ తన బొమ్మలను నీటి, నూనె రంగులతో అందంగా తీర్చిదిద్దుతాడు. మంచు పొలాలు, గ్రామీణ ప్రాంత, సముద్రతీరాల అందాలను తన బొమ్మల్లో బంధించడానికి ఇష్టపడతాడు.

సినీ సెంటిమెంట్లు

సినిమా పరిశ్రమలో సెంటిమెంట్లకు ఎక్కువ ప్రాధాన్యత వుంటుంది. ముహూర్తపు కొబ్బరికాయ మొదలు ఆఖరి గుమ్మడికాయ వరకు అనుక్షణం సెంటిమెంట్లను ఇండస్ట్రీ లెక్కగడుతుంది. సెంటిమెంట్ల కంటే ప్రేక్షకుని తీర్పే విలువైనదని తెలిసినా ఎవరి సెంటిమెంట్లను వారు సెంటిమెంట్‌గా పాటించడం జరుగుతుంది. భారీ విజయాలను అందుకున్నప్పుడు సెంటిమెంట్లను మరింత బలంగా పాటిస్తారు. ఫ్లాపులు పలకరిస్తున్నా సెంటిమెంట్లను వదులుకోలేని పరిస్థితుల్లో ఉండడం కూడా సినీ పరిశ్రమలో సహజం. సెంటిమెంట్లు క్రమేపి అలవాట్లుగా మారిపోయినా చూసే ప్రేక్షకుడికి అది సెంటిమెంట్‌గానే కన్పిస్తుంది.



దర్శకేంద్రుడు రాఘవేంద్రరావుని గడ్డం లేకుండా గుర్తుపట్టడం కష్టం. గుర్తుపడితే ఆశ్చర్యపోకతప్పదు. నిండైన గడ్డంతో కనిపించే రాఘవేంద్రరావు సినిమా నిర్మాణం పూర్తయ్యాక దాన్ని తొలగిస్తారన్న సంగతి చాలా మందికి తెలియక ఆ టైమ్‌లో చూసిన వారు ఆశ్చర్యపోతారు. ఇది సెంటిమెంటా? అలవాటా? అంటే ప్రతి సినిమాకు యాధృచ్ఛికంగా జరిగిపోయిందనే చెప్పాలి. జయాపజయాల మాట ఎలావున్నా ఎప్పుడూ మైకు పట్టి అనర్గళంగా మాట్లాడని రాఘవేంద్రరావు దర్శకుడిగా 105 సినిమాలు తీశారు. వాటిలో ఎక్కువ శాతం జూబ్లీ, సిల్వర్ జూబ్లీలు జరుపుకున్నవే కావడం వలన గ్లామర్ దర్శకుడిగా నిండైన గడ్డంతో ప్రేక్షకుల మదిలో నిలిచిపోయారు.

తలకి విచిత్రమైన కర్చీఫ్ కట్టుతో కనిపించే కోడిరామకృష్ణది మరో సెంటిమెంట్. అనుకోకుండా ఓ షూటింగ్‌లో తలనొప్పి కారణంగా కట్టుకున్న ఆ కర్చీఫ్ ఇప్పటికీ అలా కొనసాగుతూనే వుంది. కొత్త సినిమా మొదలవుతుందంటే ఈయన కూడా కర్చీఫ్‌లు తీసుకుంటాడు. ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యేవరకు వాటిని బ్యాండులుగా వాడతారు. మొదట్లో సెంటిమెంట్‌గా భావించి కట్టుకున్నా ప్రస్తుతం అది అలవాటు కమ్ సెంటిమెంటై కూర్చుంది. ప్రేక్షకుల మదిలో కూడా కోడిరామకృష్ణ రూపంలో కోడి మార్క్ తలకట్టుగా నిలిచిపోయింది. దాసరి శిష్యునిగా వచ్చిన ఈ దర్శకుడు పాతికేళ్ళలో 100 సినిమాలను దాటేశాడు. చిన్న చిత్రాలతో భారీ విజయాలు సాధించడం, పెద్ద చిత్రాలతో రికార్డులు బ్రేక్ చేయడం ఈయన సెంటిమెంట్‌కి నిదర్శనంగా కన్పిస్తుంది.

మల్లెమాల కుమారుడైన శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి కోడిరామకృష్ణను దర్శకునిగా పెట్టుకోవడం సెంటిమెంట్, కాదంటే కంఫర్టబుల్ దర్శకుడని చెప్పాలి. ఈయన కోడిదర్శకత్వంలో "అంకుశం, తలంబ్రాలు, ఆహుతి" వంటి భారీ విజయాల తర్వాత కారణాలు ఏమైనా కోడి స్థానంలో మరో దర్శకుణ్ణి పెట్టి 'ఆగ్రహం' తీసారు. అది ఫ్లాప్ కావడంతో ఆ తరువాత చిత్రాల నుండి నిన్నటి 'అరుంధతి' వరకు కోడినే దర్శకుడుగా పెట్టుకున్నాడు. ఇదంతా చూస్తే శ్యామ్‌ప్రసాద్ చిత్రాలకు కోడి సెంటిమెంట్ వుందన్నది ప్రేక్షకులు ఎప్పుడో తెలుసుకున్నారు. కాదులేదు అంటే నమ్మరన్నది సత్యం. భార్గవ్ ఆర్ట్స్ నిర్మించే చిత్రాలకు 'మ' అక్షరంతోనే పేరు పెట్టాలన్నది సెంటిమెంట్ కావడంతో 'మంగమ్మగారి మనవడు' చిత్రం తరువాత 'ముద్దుల మామయ్య, మువ్వగోపాలుడు, ముద్దుల కృష్ణుడు, మన్యంలో మొనగాడు, మాపల్లెలో గోపాలుడు, మాతో పెట్టుకోకు, మా బాలాజీ, మధురానగరిలో" అంటూ సినిమాలు వచ్చాయి. ఇదే బ్యానర్‌లో బాలకృష్ణ-కోడిరామ కృష్ణ కాంబినేషన్ కూడా సెంటిమెంటే. దాదాపుగా ఈ బ్యానర్ చిత్రాలన్నీ కోడి రామకృష్ణ దర్శకత్వం వహించగా యావరేజ్, హిట్, సూపర్‌హిట్‌లు సాధించాయి.

కళాతపస్వి కె.విశ్వనాథ్‌కి 'స' అక్షరం సెంటిమెంట్ వుంది. ఆయన మొదటి చిత్రం ఆత్మగౌరవం అయినప్పటికి 'శారద' సినిమా నుండి భారీ విజయం అందుకోవడంతో "సిరిసిరి మువ్వ, సీతామహాలక్ష్మి, శంకరాభరణం, స్వాతిముత్యం, సాగరసంగమం, స్వయంకృషి, శుభలేఖ, శుభసంకల్పం, శృతిలయలు, స్వాతికిరణం" వంటి అనేక సినిమాలు 'స' కారంతో మంచి హిట్‌నిచ్చాయి. ఆయన మధ్యలో బాలకృష్ణతో 'జననీ జన్మభూమి'తో మరో అక్షర ప్రయోగం చేసి భంగపడడంతో నిన్నటి అల్లరి నరేష్ చిత్రం శుభప్రదం వరకు 'స'కారాన్నే కంటిన్యూ చేస్తూ వచ్చారు. దర్శకత్వ బాధ్యతలు చేపట్టే సమయంలో ఖాకీ దుస్తులు ధరించడం పనిపట్ల అంకిత భావానికి నిదర్శనం.

కృష్ణ సినిమాలకు గిరిబాబు సెంటిమెంట్.

కృష్ణ నటించిన సినిమాల్లో దాదాపుగా గిరిబాబు నటించడం విశేషం! ఇది అనుకోకుండా జరిగినా నిర్మాతలు సెంటిమెంట్‌గా ఫీలయ్యి గిరిబాబుని కంపల్సరీ క్రూర విలన్ పాత్రలో ఎక్కువ అవకాశాలు కల్పించారు. ఆ తర్వాత గిరిబాబు, కృష్ణ కాంబినేషన్‌లో అనేక పాత్రల్లో నటించి మెప్పించారు. ఇప్పటికి ప్రేక్షకులు టీవీల్లో గిరిబాబుని చూసి సాధ్యమైనంత వరకు అది కృష్ణ చిత్రమని భావిస్తుంటారు.

తేజ తన తొలిచిత్రం 'చిత్రం' టైటిల్‌ని పరిశీలిస్తే సిల్వర్ కలర్‌లో కనిపిస్తుంది. ఆయన తదుపరి తీసిన 'జయం, నిజం, నువ్వు నేను, ఔనన్న –కాదన్న , జై, ధైర్యం, విచిత్రం' వంటి సినిమా లోగోలన్నీ ఇదే సిల్వర్ కలర్‌తో ఒకే టైపు లెటరింగ్‌తో వచ్చాయి. బహుశా ఇదంతా సెంటిమెంట్ మహత్యమనుకోవడం వల్ల కావచ్చు. రెండో సినిమాగా తేజ దర్శకత్వంలో వచ్చిన 'ఫ్యామిలీ సర్కస్' టైటిల్ లో లోగో వేరేస్టైల్‌లో ఉండడం వలన ఫ్లాప్ అయ్యిందని భావించారో ఏమో ఆ తర్వాత నుండి 'చిత్రం' లోగో స్టైల్‌నే ఫాలో అయ్యాడు. ఒకవేళ ఇది తెలియకుండా జరిగినా ప్రేక్షకులు దీనిని

జయాపజయాల మాట ఎలావున్నా సినిమా పరిశ్రమలో సెంటిమెంట్ ఒక్కసారి జతైతే దానిని విడిచి పెట్టడం చాలా కష్టమని ఇండస్ట్రీవారికి తెలియంది కాదు. సెంటిమెంట్స్ మాట ఎలావున్నా సినిమాలను విడుదల చేయడం గురు, శుక్రవారాలు శుభప్రదమైనవని తెలుగువారు, భావిస్తే, తమిళనాడు వారు అమావాస్యను ముహూర్తంగా ఎంచుకుని సినిమాలు విడుదల చేయడం వారి సెంటిమెంట్. సినిమా ప్రేక్షకులను అలరించే విధంగా అన్ని హంగులతో సంతృప్తికరంగా రూపొందించబడిన నాడు. సెంటిమెంట్లను అధిగమించి విజయాన్ని అందించడం ఖాయమన్నది వాస్తవం.

సెంటిమెంట్‌గానే భావిస్తారు.

వెంకటేష్ సినిమాల్లో ఓ సెంటిమెంట్ రన్ అవుతుంది. హీరో ఇంట్రడక్షన్‌లో బ్లాక్‌కలర్ డ్రస్ వేసుకుంటే అది వెంకటేష్‌కి బాగా కలిసొస్తుందని చెప్పుకుంటుంటారు. అందుకే వెంకటేష్ దాదాపు ఎక్కువ సినిమాల్లో బ్లాక్ డ్రస్‌తోనే ఎంట్రీయిస్తాడు. కలర్ మారిన సినిమాలు ఫ్లాప్‌కి చేరువయ్యాయి. ఇంతటి చిన్న సెంటిమెంట్ ఎవరి దృష్టికి మార్కుకాని సెంటిమెంట్ చిత్రవిజయాన్ని నిర్దేశిస్తుందంటే ఆశ్చర్యపడక తప్పదు. బ్లాక్‌డ్రస్ ఎంట్రీలో ఫ్లాప్‌లు లేవా? అంటే వాటి శాతం తక్కువ కావడం వలననే సెంటిమెంట్ నెగ్గిందనుకుంటుంటారు. జయాపజయాలు కామన్. అయితే ఎక్కువ విజయాలకే సెంటిమెంట్ వర్తిస్తుందనేది చాలమంది భావిస్తారు. సినిమా మొదటి షాట్ చెప్పేస్తుంది జయపజయాలనంటారు సినీ పరిశీలకులు. హీరో నిద్రపోయి లేస్తే సినిమాకు బద్ధకం వదిలి భారీ హిట్ లభిస్తుందని గ్యాంగ్‌లీడర్, పెళ్ళి సందడి వంటి వాటిని ఉదాహరణగా చెప్తుంటారు సినీప్రియులు. హత్యలు, రక్తపాతం జరిగిన సినిమాలు భారీ విజయాలనే నమోదు చేసుకున్నాయి. కొంతమంది దర్శకులు వీటన్నింటికీ దూరంగా దేవుని ప్రార్ధనాగీతం, పూజపై తొలి షాట్ పెడతారు. కొంతమంది క్రేజీ దర్శకులు తమ పేరు ఎప్పుడూ ఒకే స్టైల్‌లో వేసుకోవడం కూడా సెంటిమెంటే. ఇలాంటి సెంటిమెంట్లు తెలియకుండా జరిగినా సినిమా విజయంతో అవి ఆలోచింపజేస్తాయి. ఇండస్ట్రీలో నమోదు కూడా కాబడతాయి.

సినిమా టైటిల్స్ విషయానికొస్తే చిరంజీవికి 'దొంగ', బాలకృష్ణ 'సింహ', కృష్ణకు 'గూఢచారి', శోభన్‌బాబుకి 'ఫ్యామిలీ', రాజేంద్రప్రసాద్‌కి 'సంఘంలోని వృత్తులు', వెంకటేష్‌కి 'రా...' నాగార్జునకు 'రొమాంటిక్, కృష్ణంరాజుకి – ప్రభాస్‌కి 'రౌద్రం', మహేష్‌బాబుకి 'మూడక్షరాలు', జూనియర్ ఎన్టీఆర్‌కి 'రెండక్షరాలు' వంటి టైటిల్స్ బాగా సక్సెస్‌లు అందించడంతో అవి సెంటిమెంట్‌గా మారి అలాంటి టైటిల్స్ పెట్టడానికి నిర్మాత దర్శకులు కుస్తీపడుతూ వుంటారు.

కొంతమంది దర్శకులకు, నిర్మాతలకు, అవసరం పడినా లేకున్నా ఏదోవిధంగా ఓ షాట్ ఫలానా ప్రదేశంలో తీయాలనేది సెంటిమెంట్, దాని వలన గత సినిమా లాగే విజయం సిద్ధిస్తుందని భావన. కొంతమంది రీమేక్ సాంగ్స్‌ని సెంటిమెంట్‌గా భావిస్తారు. శివాజీ తన సొంత చిత్రం 'తాజ్‌మహల్‌'లో తన మొదటి చిత్రం పాటను 'మాయదారి మైసమ్మో...'ను రీమేక్‌గా వాడాడు. డా॥ డి రామానాయుడికి తన సినిమా రీలును తిరుపతి తీసుకెళ్ళడం సినిమాను విజయవాడలో చూడడం సెంటిమెంట్.

జయాపజయాల మాట ఎలావున్నా సినిమా పరిశ్రమలో సెంటిమెంట్ ఒక్కసారి జతైతే దానిని విడిచి పెట్టడం చాలా కష్టమని ఇండస్ట్రీవారికి తెలియంది కాదు. సెంటిమెంట్స్ మాట ఎలావున్నా సినిమాలను విడుదల చేయడం గురు, శుక్రవారాలు శుభప్రదమైనవని తెలుగువారు, భావిస్తే, తమిళనాడు వారు అమావాస్యను ముహూర్తంగా ఎంచుకుని సినిమాలు విడుదల చేయడం వారి సెంటిమెంట్. సినిమా ప్రేక్షకులను అలరించే విధంగా అన్ని హంగులతో సంతృప్తికరంగా రూపొందించబడిన నాడు సెంటిమెంట్లను అధిగమించి విజయాన్ని అందించడం ఖాయమన్నది వాస్తవం.

- బాసు

చూద్దామా

స్వర్ణ గోపురం

తిరుమల ఆలయానికి చిహ్నం బంగారు గోపురం. దీనినే ఆనంద నిలయం అని కూడా పిలుస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆనంద నిలయం తపాలా బిళ్లను కూడా వేసింది. ఆనంద నిలయం నిర్మాణం, బంగారు తాపడం చేసిన తర్వాతే తిరుమలకు యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పవచ్చు. ఏడుసార్లు బంగారు పూత పూసుకున్న ఈ సుందర స్వర్ణ గోపురం వెనుక చాలా కథే దాగివుంది. సరికొత్తగా 'అనంత స్వర్ణమయం' పథకం కింద శ్రీవారి గర్భగుడినంతా బంగారు తాపడం చేయాలన్న ప్రయత్నాలు జరిగాయి. కానీ అక్కడి శాసనాలు కనుమరుగౌతాయని కొందరు కోర్టుకెళ్లడంతో ఆ పనులకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయనుకోండి. మరి ఆనందనిలయ విశేషాలేంటో తెలుసుకుందామా...

కొండలు..కోనలు..జలపాతాలు..క్రూర మృగాలు..పచ్చని లోయలో శ్రీవెంకటేశ్వరుడు! ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, గాలికి తట్టుకుంటూ భక్తుల పూజలందుకుంటోందాయన తొమ్మిది అడుగుల నిలువెత్తు నల్లని విగ్రహం. ఆయనకు నీడ లేకపోతే ఎలా అని రంగదాసు అనే భక్తుడు తొలి ప్రయత్నం ప్రారంభించారు. స్వామి విగ్రహానికి తన ఎత్తు వరకు గోడను నిర్మించాడు. బహుశా ఇది వెయ్యేళ్ల కిందటి మాట. తిరుమల ఆలయంలో లభ్యమౌతున్న శాసనాల ఆధారంగా చూస్తే మూల విరాట్టు కొలువై వున్న గర్భాలయం 12.9 అడుగుల చతురస్రాకార కొలతలతో వుంది. ఈ గర్భాలయాన్ని చోళరాజులు తమ నిర్మాణ శైలిలో క్రీ.శ.970కి పూర్వం నిర్మించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే గర్భాలయం గోడలు ఏడడుగుల వెడల్పుతో నిర్మించినవి. అంటే భవిష్యత్తులో నిర్మించనున్న ఆనందనిలయ విమానబరువు మోసే విధంగా ఆ గోడల నిర్మాణం జరిగింది. గర్భాలయం నిర్మించిన 200 సంవత్సరాల తర్వాత ఆనందనిలయం గోపురం నిర్మాణం జరిగింది. ఈ రెండు వందల సంవత్సరాల్లో శైవ, వైష్ణవుల మధ్య తీవ్ర గొడవలు జరిగినట్లు చరిత్రకారులు చెపుతారు. ఆ తర్వాత రామానుజాచార్యులు వీరి మధ్య సమస్యను పరిష్కరించిన తర్వాత గానీ ఆలయ అభివృద్ధి మొదలు కాలేదు. క్రీ.శ. 1205-1262 మధ్య కాలంలో నారాయణవనాన్ని రాజధానిగా చేసుకుని వీరనరసింగదేవ యాదవ రాయలు అనేరాజు పరిపాలించాడు. ఈయన మొదట చోళులకు, తర్వాత పాండ్యులకు సామంతరాజుగా వున్నాండు. ఈయన దగ్గర తిరుప్పుల్లాని అనే శిల్పి ఉండేవాడు. అద్భుత ప్రతిభాశాలి. ఈయనకు ఆనందనిలయం నిర్మాణ పనులను అప్పగించారు. తిరుప్పుల్లాని తిరుమలను సందర్శించి, నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను రాజు ముందుంచారు. రాజు ఉత్తర్వుల మేరకు ఆనందనిలయం నిర్మాణం మొదలైంది. ఆనంద నిలయం పూర్తియిన తరువాత వీరనరసింగదేవ యాదవ రాయలు తన ఎత్తు బంగారాన్ని వెంకటేశ్వరస్వామికి కానుకగా సమర్పించారు. ఆ బంగారంతో ఆనందనిలయానికి బంగారు తాపడం చేయించినట్టు ఆధారాలున్నాయి. పాండు రాజైన జాతవర్మ సుందరపాండ్యుడు బంగారు కలశాల్ని ఆనందనిలయం పైభాగాన ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత ప్రాకారాల నిర్మాణాలు జరిగినట్టు శాసనాలను బట్టి తెలుస్తోంది. ఆలయ నిర్మాణాన్ని ఆ రోజుల్లో జియ్యర్లు, అర్చకులు, ఆచార్య పురుషులు, స్థానికులతో ఏర్పడిన సభాయార్ అనే ఆలయ కమిటీ పర్యవేక్షించేది.

ఏడు సార్లు బంగారు తాపడం

ఆనంద నిలయ నిర్మాణం, బంగారు తాపడం తర్వాతే తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. లభ్యమౌతున్న శాసనాలను బట్టి ఆనంద నిలయానికి ఏడు సార్లు బంగారు తాపడం జరిగింది.

- మొదటిసారి వీరనరసింగదేవ యాదవ రాయలు బంగారు తాపడం చేయించారు.
- 1359లో సాళువ నరసింగరాయల ముత్తాత సాళువ మంగిదేవుడు రెండవ సారి బంగారు తాపడం చేయించారు.
- 1417లో విజయనగర రాజుల వద్ద మహామంత్రిగా వున్న మాధవ్ దాసర్ చంద్రగిరి బాధ్యతలు తీసుకున్న తర్వాత మూడోసారి బంగారు తాపడం చేశారు. ఈయన మహా మండపాన్ని కూడా నిర్మించారు.
- 1518లో శ్రీ కృష్ణదేవరాయలు 30 వేల బంగారు కాసులతో ఆనంద నిలయానికి నాల్గవసారి బంగారు తాపడం చేయించారు.
- 1630లో కంచికి చెందిన కోటి కన్యాదానం తాతాచార్యులు ఐదోసారి బంగారు తాపడం చేయించారు.
- 1908లో మహంతు ప్రయాగ్‌దాస్‌జీ ఆనందనిలయానికి బంగారు తాపడం చేయించారు.
- టిటిడి ఏర్పడిన తర్వాత 1958లో అప్పటి ఇఓ అన్నారావు ఆనంద నిలయానికి బంగారు తాపడం చేయించడంతోపాటు, మహాసంప్రోక్షణ చేయించారు.

- వళిగళం గోపి, తిరుపతి.

బరాణి సుండల్

కావలసిన వస్తువులు

పచ్చిబరాణీలు - అరకప్పు, ఆవాలు-అరచెంచా
ఎండుమిర్చి -3, మినపపప్పు-1 చెంచా
కొబ్బరి - చిన్నముక్క, ఉప్పు - చాలినంత
కరివేపాకు - 2 రెబ్బలు, పసుపు-చిటికెడు
నూనె - 2 చెంచాలు, జీలకర్ర - కొంచెం
లవంగాలు - 5, పచ్చిమిర్చి -2, నిమ్మకాయ - 1 చెక్క

తయారుచేసే విధానం

బరాణీలు అప్పటికప్పుడు వొలిచినవయితే నానబెట్టనక్కరలేదు. గట్టివయితే ఒక రాత్రిముందే నానబెట్టి వుంచాలి. పసుపు, నీళ్ళూ కలిపి బాగా మెత్తబడేవరకూ ఒక పాత్రలో ఉడికించాలి. ఉడుకుతున్నప్పుడే ఉప్పుకూడా కలపవచ్చు.

పచ్చిమిరపకాయలు కూడా ముక్కలుచేసి వుడుకుతున్నప్పుడే వేస్తే మంచిది. కొబ్బరికోరు, చితకకొట్టిన లవంగాలు బరాణీలతోపాటు వుడకబెట్టాలి. మూకుడులో నూనెవేసి కాగిన తర్వాత మినపప్పు, ఆవాలు, ఎండుమిర్చి, జీలకర్ర, కరివేపాకు వేసి తాలింపు పెట్టాలి.

ఈ తాలింపులో వుడికిన బరాణీలు కలిపి వెంటనే మూత పెట్టేస్తే వాసన పోకుండా ఘుమఘుమలాడుతూ వుంటుంది. నిమ్మకాయ పిండుకుని తింటే చాలా రుచిగా వుంటుంది.

వీట్ కేక్



కావాల్సిన వస్తువులు

గోధుమలు- పావుకిలో, పంచదార- పావుకిలో, నెయ్యి- 100 గ్రాములు,
జీడిపప్పు- 25 గ్రాములు,
కిస్‌మిస్- 10 గ్రాములు,
యాలకులు - 10 గ్రాములు.

చేసే పద్ధతి

ఇది కావలసిన రోజుకి ఒక రోజు ముందు తయారుగా వుండాలి. గోధుమలు నీళ్ళలో నానబొయ్యాలి. ఒక రాత్రంతా నానాలి. నానిన గోధుమలను మెత్తగా రుబ్బాలి. రుబ్బేటప్పుడు ఎక్కువ నీళ్ళు పొయ్యకూడదు. నీళ్ళు చిలకరించాలంతే. రుబ్బిన తర్వాత ఎక్కువ నీళ్ళు పొయ్యాలి. ఇప్పుడు గోధుమపాలు తయారు చేశామన్నమాట. ఈ పాలని ఒక పాత్రలో పలచని గుడ్డ సాయంతో బాగా వడకట్టాలి. మిగిలిపోయిన పిప్పిని మళ్ళీ రుబ్బి వడకట్టుకోవచ్చు.

ఇలా నాలుగైదు సార్లు చేస్తే మిగిలేది వట్టి గోధుమ పొట్టు. ఆ పొట్టును అవతల పారెయ్యండి. గోధుమపాలను మరిగించాలి. బాగా మరిగిస్తుంటే ముద్దగా అవుతాయి. ఈ ముద్దలో పంచదార కలపాలి. పంచదార వెయ్యగానే పలచబడినట్టు కనిపిస్తుందిగాని చల్లారేకొద్దీ గట్టిపడుతుంది.

వేడిగా ఉండగానే నెయ్యి, యాలకుల పొడి, వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ వేసి బాగా కలబెట్టాలి. తర్వాత వెంటనే ఒక పళ్ళెంలో దిమ్మరబోసి చదునుగా పరచాలి. గాలికి ఆరనిస్తే బాగా బిగుస్తుంది. అప్పుడు ముక్కలు కోసుకుని తినొచ్చు.

పొటాటో వడ

కావలసిన వస్తువులు

బంగాళదుంపలు -పావుకిలో, శనగపిండి-125 గ్రాములు
ఉల్లిపాయలు-100 గ్రాములు, పచ్చిమిర్చి -50 గ్రాములు
అల్లం -కొంచెం, ఉప్పు - సరిపోయినంత
సోడా - చిటికెడు, జీలకర్ర - కొంచెం, నూనె- పావుకిలో

తయారు చేసే విధానం

కడిగిన బంగాళదుంపలు బాగా వుడికించాలి. పొట్టు తీసెయ్యాలి. దీనిని రుబ్బురోలులో వేసి రుబ్బాలి. లేదా చేతిలోవేసి గట్టిగా పిసికినా సరిపోతుంది. తరిగి పెట్టుకున్న ఉల్లిపాయలు, మిర్చి, అల్లం అందులో కలపాలి.

శనగపిండి, ఉప్పు, తినేసోడా, జీలకర్ర బాగా కలిసేలా చెయ్యాలి. కొద్దిగా నీళ్ళు పోస్తే బాగా కలుస్తుంది. ఎక్కువనీళ్ళ పొయ్యకూడదు. దీనిని మర్దనగాచేసి వుంచుకోవాలి. ఆకుమీద గుండ్రంగా వడలలాగా తయారు చేసి నూనెలో వేయించాలి.

బీరకాయ దోసె

కావలసిన వస్తువులు

బీరకాయలు -2, టొమాటో -1
ఉల్లిపాయలు -1, పచ్చిమిర్చి -4
బియ్యపిండి- 1 టేబుల్ స్పూన్
నూనె - 2 టేబుల్‌స్పూన్లు, జీలకర్ర- కొంచెం, ఉప్పు- చాలినంత

తయారుచేసే పద్ధతి

బీరకాయ చెక్కుతీసి ముక్కలుగా కోసుకోవాలి. టమేటో ముక్కలుగా కోసుకోవాలి. బియ్యప్పిండి నానబెట్టి వుంచుకోవాలి. బీరకాయ ముక్కలు, టమేటో ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు అన్ని కలిపి మెత్తగా రుబ్బుకోవాలి.

పెనానికి నూనెరాసి బాగా వేడెక్కిన తర్వాత గరిటతో పిండి తీసుకుని పల్చగా అట్టులా వేసుకోవాలి. పలచగా వేసుకుంటే తిరగెయ్యవలసిన పని వుండదు. లేకపోతే మళ్ళీ నూనెరాసి తిరగెయ్యటం మంచిది.



మళ్ళీ నూనె రాయడానికి అట్టు తీయనవసరం లేదు. అట్టు వుండగానే కాస్త నూనె వేస్తే కిందికి దిగుతుంది. అప్పుడు తిరగెయ్యవచ్చు.

తెలుసుకుందామా...

అది 1948వ సంవత్సరం. తెలంగాణ సాయుధ పోరాటం ఉవ్వెత్తున సాగుతున్న తరుణమది. నిజాం రజాకార్లను తరిమి కొట్టి గ్రామాల్లో గ్రామ రాజ్యాలు అప్పడప్పడే రూపుదిద్దుకుంటున్న కాలమది. ఎవరికీ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. వెట్టిచాకిరి సంకెళ్లను ఛేదించుకుని ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడం అప్పడే ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో కేంద్ర సైన్యాలు నైజాంలో ప్రవేశించాయి. ఎలాంటి ప్రతిఘటన లేకుండానే నైజాం తన సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేస్తున్నట్లు అదే సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రకటించాడు.

- సారంపల్లి మల్లారెడ్డి

వీర తెలంగాణా పోరాటగాథలు...

ఆదే రోజు సికింద్రాబాద్‌లోని బొల్లారంలో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. నిజాం లొంగిపోయిన తరువాత యూనియన్ సైన్యాలు వెనక్కి వెళ్లాలి. కానీ అలా జరగలేదు. అవి అక్కడే తిష్టవేశాయి. కమ్యూనిస్టు దళాలను, నాయకులను అణచడమే ధ్యేయంగా తీవ్ర నిర్బంధకాండకు పూనుకున్నాయి. కాన్‌సెంట్రేషన్ (చిత్రహింసల) క్యాంపులు పెట్టారు. పోరాట నాయకులను దిగంబరులను చేసి తల కిందికి, కాళ్ళు పైకి వేలాడదీసి ఊపుతూ పచ్చటి బరిగెలతో వాతలు వచ్చే వరకు కొట్టేవారు. అరికాళ్లపై తోలు చిట్లే విధంగా లాఠీలతో బాదారు. వేలిగోళ్ళల్లో గుండుసూదులు గుచ్చేవారు. ఆసనాలల్లో కారంపెట్టారు. మహిళలపై అఘాయిత్యాలకు లెక్కలేదు. భర్తల ముందే స్త్రీలను చెరిచారు. ఇదీ మన కేంద్ర సైన్యం కొనసాగించిన క్రూర నిర్బంధ విధానం. సైన్యం ఆసరాతో భూస్వాములు, గూండాలు, రజాకార్లు చెలరేగారు. యూనియన్ సైన్యాలు రాకపూర్వం సాయుధ రైతాంగ పోరాటంలో 1500 మంది నేలకొరిగారు. యూనియన్ సైన్యాలు వచ్చాక 2,500 మంది చంపబడ్డారు. వారంతా ప్రజాదరణ పొందిన నాయకులే. యూనియన్ సైన్యాలు పెట్టిన చిత్రహింసలు నిజాం సైన్యం పెట్టిన హింసల కన్నా దారుణమైనవి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించింది. ఒకవైపు నిజాంను ఆపద్ధర్మ ప్రభుత్వ అధిపతిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, మరోవైపు ప్రజలకు అండగా వున్న కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. పట్టణాలకు వెళ్లిన భూస్వాములు తిరిగి గ్రామాలకు చేరుకుని కోల్పోయిన భూములను సైన్యం అండదండలతో హస్తగతం చేసుకోనారంభించారు. చాలావరకు భూములను పేదల నుండి తిరిగి లాక్కొన్నారు. గ్రామాలకు గ్రామాలే ఖాళీ చేయించారు. ఈ పరిస్థితుల్లో గతంలో సాధించుకున్న భూములను రక్షించుకోవాలని, స్వేచ్ఛను కాపాడుకోవాలని, వెట్టి చాకిరిని నిర్మూలించాలని కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం కొనసాగించింది.

తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటాన్ని అణచివేయడం చిటికెలో పని అని కేంద్రం ప్రగల్భాలు పలికింది. రెండు సంవత్సరాలైనా దాని వల్ల కాలేదు. పైగా పోరాటం మరిన్ని ప్రాంతాలకు విస్తరించింది. ఈ పరిస్థితిని గమనించిన కేంద్ర ప్రభుత్వం భూస్వాముల భూములపై 1951వ సంవత్సరం నాటికి ఎవరు సాగులో వుంటే వారికే భూపట్టా హక్కు కల్పిస్తామని చారిత్రాత్మక రక్షిత కౌల్దారీ చట్టం 38ఇ ని ప్రకటించింది. దీనిపై న్యాయస్థానంలో సవాల్ చేయడానికి వీలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. కమ్యూనిస్టుపార్టీపై నిషేధం ఎత్తివేయడానికి అంగీకరించింది. ఫలితంగా 1951 అక్టోబరు 21న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటున్నట్లు కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అమోఘమైన పాత్ర నిర్వహించింది. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటమంటే కమ్యూనిస్టుల పోరాటం, కమ్యూనిస్టుల పోరాటం అంటే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం అన్నంతగా ఆ పోరాటంతో కమ్యూనిస్టుపార్టీ పెనవేసుకుపోయింది.

అయితే నిజాం యూనియన్ సైన్యాలకు లొంగిపోయిన సెప్టెంబరు17వ తేదీని తెలంగాణా విముక్తి దినంగా కొందరు, నైజాం పాలన నుండి హిందువులు విముక్తి పొందిన రోజుగా మరి కొందరు (బిజెపివారు) చిత్రిస్తూ అసలు వాస్తవాలను మరుగు పరుస్తున్నారు. ఈ వికృత వక్రీకరణల లోగుట్టు అర్థం కావాలంటే ఆ మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ

పోరాటానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం వుంది.

నిజాం పాలనలో ప్రజల కడగండ్లు

నైజాం సంస్థానం 83వేల చదరపు మైళ్ల దాకా విస్తరించి వుండేది. నేటి తెలంగాణా జిల్లాలైన మెదక్, హైదరాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్, కరీం నగర్‌లతో పాటుగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్, బీడ్, నాందేడ్ పర్బని, ఉస్మానాబాద్, కర్నాటక రాష్ట్రంలోని గుల్బర్గా, బీదర్, రాయిచూర్ నైజాంలో అంతర్భాగంగా వుండేవి. నిజాం పాలన కింద వున్న 5.03 కోట్ల ఎకరాలలో 3కోట్ల ఎకరాలు శిస్తు చెల్లింపు కింద, 1.5 కోట్ల ఎకరాలు జాగీర్దారీ వ్యవస్థ కిందవుండేవి. 10శాతం నైజాం స్వంత భూములున్నాయి. వీటిని సర్ఫేఖాస్ భూములు అంటారు. ప్రజల నుండి కొల్లగొట్టిన ధనం ఏటా 2 కోట్లు నిజాం కుటుంబ ఖర్చులకు వినియోగించేవారు. రైతులు, చేతివృత్తి దారులు, దళితులు వెట్టిచాకిరి చేస్తుండేవారు. శిస్తు చెల్లింపులో ఏమాత్రం జాప్యం జరిగినా బట్టలూడదీసి ఎర్రటి ఎండలో కాలుతున్న బండలపై పడుకోబెట్టేవారు. భూస్వాముల కూతుళ్ళ వివాహాలు జరిగినప్పుడు చేతివృత్తుల కులాల్లోని బాలికలను వారి అమ్మాయికి బానిసలుగా పంపేవారు. వీరు కూడా కట్నంలో ఒక భాగమే. వారి కుటుంబాలలో జరిగే వివాహాలన్నింటికీ సరుకులు, మాంసం, పదార్థాలు వగైరా ఉచితంగా సరఫరా చేయాలి. రైతులు భూస్వాముల భూములను దున్ని పంటలు వేశాకనే తమ భూములను సాగుచేసుకోవాలి. దీనిని ఎదిరిస్తే మరణదండన విధించేవారు.

ఉద్యమానికి నాంది

1934లో కోస్తాలో ప్రారంభమైన కమ్యూనిస్టు ఉద్యమం క్రమంగా తెలంగాణాకు విస్తరించింది 1940 నాటికి ఆంధ్రమహాసభలోని అతివాదులను కమ్యూనిస్టులు ఆకర్షించారు. ఈ పరిస్థితుల్లో ఇరుప్రాంత ఉద్యమాలను సమన్వయం గావిస్తూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 1946లోనే "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" పుస్తకాన్ని ప్రచురించారు. ఇది స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన చరిత్ర. ఆ విధంగా తెలంగాణా ఉద్యమంతో కమ్యూనిస్టులకు సంబంధాలు ఏర్పడ్డాయి.

1946లో చాకలి (చిట్యాల) అయిలమ్మ భూములలోని పంటను కాజేయడానికి పక్కనే వున్న దేశ్‌ముఖ్ విసునూరు రామచంద్రారెడ్డి మనుషులు దౌర్జన్యంగా పంటకోయడానికి రాగా సంఘం నాయకత్వాన స్థానిక ప్రజలు దానిని తిప్పికొట్టారు. భూస్వామి చర్యకు నిరసనగా దొడ్డి



ఎత్తిన తుపాకులు దించకుండా రైతులు, చేతివృత్తులు వారు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు సాయుధ దళాలుగా ఏర్పడి పెద్దయెత్తున భూస్వాముల భూముల ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ సాయుధ దళాల పోరుకు దడిచి భూస్వాములు పట్టణ ప్రాంతాలకు పరుగులు తీశారు. నాటి భూస్వాములైన విసునూరు దేశ్‌ముఖ్ ఒక లక్ష ఎకరాలు, జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి 1.50లక్షల ఎకరాలు, దేవరకొండ మల్లాపురం రంగారెడ్డి, చందంపల్లి దొరలు, మిర్యాలగూడ చెరుకుపల్లి నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్ జేతవోల్ దొరలకు వేలాది ఎకరాల భూములపై హక్కులుండేవి. ఈ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్నారు. 3వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేశారు.

కొమురయ్య నాయకత్వాన ఊరేగింపు జరిపారు. ఊరేగింపు విసునూరు గ్రామం చేరగానే చాటునుండి నైజాం పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అక్కడికక్కడే మరణించారు. దాంతో కోపోద్రిక్తులైన ప్రజలు దేశ్‌ముఖ్ కోటపై దాడి చేశారు. పోలీసులు, గూండాల చేతుల్లోని తుపాకులు లాక్కున్నారు. ఈ ఘటన 1946 జులై 4న జరిగింది. దొడ్డి కొమురయ్య మరణంపై కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాపితంగా విస్తృతంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. ఆ ప్రదర్శనలను నైజాం సైన్యంతో పాటు భూస్వామ్య గూండాలు అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో ప్రజలు సాయుధులై తిరుగుబాటు చేశారు. అ విధంగా పోరాటం ప్రారంభమైంది.

ఎత్తిన తుపాకులు దించకుండా రైతులు, చేతివృత్తులు వారు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు సాయుధ దళాలుగా ఏర్పడి పెద్దయెత్తున భూస్వాముల భూముల ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ సాయుధ దళాల పోరుకు దడిచి భూస్వాములు పట్టణ ప్రాంతాలకు పరుగులు తీశారు. నాటి భూస్వాములైన విసునూరు దేశ్‌ముఖ్ ఒక లక్ష ఎకరాలు, జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి 1.50లక్షల ఎకరాలు, దేవరకొండ మల్లాపురం రంగారెడ్డి, చందంపల్లి దొరలు, మిర్యాలగూడ చెరుకుపల్లి నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్ జేతవోల్ దొరలకు వేలాది ఎకరాల భూములపై హక్కులుండేవి. ఈ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్నారు. 3వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేశారు.

1946లో ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అనే సంస్థ ఖాసిం రజ్వీ నాయకత్వాన ఏర్పాటైంది. రజ్వీ మహారాష్ట్రలోని లాథూర్‌కు చెందిన న్యాయవాది. 4లక్షల మంది (రజాకారులు) వాలంటీర్లను తయారు చేశారు. 56 కేంద్రాలు నడిపాడు. ఈ సంస్థ భూస్వాములతో మిలాఖతై ప్రజలపై పెద్ద ఎత్తున నిర్బంధకాండ సాగించింది. వీరికి నైజాం సైన్యం పూర్తి తోడ్పాటునందించింది. వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారు. స్టేట్ కాంగ్రెస్ పేరుతో ఉన్నవారు ఈ ప్రజా ఉద్యమానికి ఆనాడు సహకరించారు. (కాని వీరు "ఆపరేషన్ పోలో" తరువాత యూనియన్ కాంగ్రెస్‌లో చేరారు). పోరాట విరమణ తరువాత, భూచట్టాన్ని నీరుగార్చారు. రక్షిత కౌలుదారీ చట్టాన్ని అమలు కాకుండా అడ్డుపడ్డారు. అమాయకులు, నిరాక్షస్యులైన రైతులచేత తాము సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు వదులుకుంటున్నట్లు సంబంధిత అధికారుల ముందు సంతకాలు పెట్టించారు. నేటికీ రక్షిత కౌలుదారీ చట్టం కింద హక్కు కలిగిన వారికి భూములు దక్కని పరిస్థితి వుంది. సెప్టెంబరు 17 గురించి గొంతు చించుకునే కొన్ని పార్టీలు ఈ మౌలిక అంశాల దగ్గరకొచ్చేసరికి ఏమీ తెలియనట్టుగా నటిస్తున్నారు

తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటాన్ని 1946 ఏప్రిల్ 7 నుంచి 1948 సెప్టెంబరు 18 వరకు మొదటి దశగాను, 1948 సెప్టెంబర్ 19 నుండి 1951 అక్టోబర్ 21 వరకు అంటే యూనియన్ సైన్యాలు సాగించిన నిర్బంధ కాండ రెండో దశగా చూడవచ్చు. మొదటి దశ పోరాటంలో హక్కులు సాధించుకోగా, రెండవ దశ పోరాటం సాధించుకున్న హక్కులను నిలుపుకోవడానికి జరిగిందని చెప్పాలి. ★



విశ్వసృష్టి ఎలా జరిగింది?

- ఎస్. వెంకట్రావు

ఈ చరాచర జగత్తు ఎలా సృష్టించబడింది?

'ఆలోచనా జ్ఞానం' అబ్బినప్పటినుండీ మానవుని వెన్నాడుతున్న ప్రశ్న ఇది. మానవుడు ఈ ప్రశ్న వేసుకున్నప్పటికి అతనికి తెలిసిన చరాచర జగత్తు (విశ్వం లేక ప్రపంచం) చాలా చిన్నది. తనూ, తన పైన ఆకాశం, కింద నేల, చుట్టూ ఉన్న ప్రకృతి ఇదే విశ్వం. విజ్ఞానం పెరుగుతున్నకొద్దీ అతని విశ్వం విస్తరిస్తూ వచ్చింది. కాని ఆయన ప్రశ్న మాత్రం అలాగే ఉండిపోయింది. ఈ ప్రశ్నకు మానవుడు రెండు రకాల సమాధానాలు ఇస్తూ వచ్చాడు. ఒకరకం సమాధానం ఆలోచనకు ప్రాధాన్యత ఇస్తే, రెండోది పదార్థానికి ప్రాధాన్యత ఇచ్చింది.

ఒకానొక అగోచరశక్తి ఈ ప్రకృతిని సృష్టించి, నడిపిస్తోంది అనేది మొదటి సమాధానం. ఈ అగోచర శక్తిని దేవుడు అన్నారు. దేవునికి ఆరంభం లేదు, అంతం లేదు. రంగు, రుచి వాసన వంటిగుణాలేవీ లేవు, నిర్గుణమైంది అన్నారు. ఇది మొదటి సమాధానం. ప్రకృతి పదార్థ మయం. దాన్ని ఎవరూ సృష్టించలేదు, నడిపించడం లేదు. ప్రకృతిలోని అంతర్గత సూత్రాల ప్రకారం ప్రపంచం నడుస్తోంది. పదార్థం యొక్క వివిధ రూపాలే ప్రకృతిలో మనకు కనిపించేది, మనం గ్రహించగలిగేదంతా. ఇది రెండో సమాధానం. మానవ జాతి ఆవిర్భావం దగ్గరనుండి ఈ రెండు రకాల సమాధానాలూ అభివృద్ధి చెందుతూ వస్తున్నాయి. ఏ సమాధానం సరైంది అనే విషయమై యుద్ధం జరుగుతూనే ఉంది.

మొదట్లో మొదటి సమాధానం బలంగా ఉండేది. అంటే దేవుడు ఈ విశ్వాన్ని సృష్టించి నడిపిస్తున్నాడు అన్న సమాధానం బలంగా ఉండేది. కాని మానవ విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ ఈ సమాధానం బలహీన పడుతూ, రెండో సమాధానం బలపడుతూ వస్తోంది. ఎందుకంటే ప్రతి శాస్త్రీయ ఆవిష్కరణా దైవ సృష్టిని పూర్వపక్షం చేస్తూ ప్రకృతిని నడిపిస్తున్న సూత్రాలను వెలుగులోకి తెస్తున్నది. అందువల్లనే మొదటినుండీ దేవునికి (మతానికి) శాస్త్రవిజ్ఞానానికీ మధ్య పోరాటం సాగుతూ వస్తోంది. ఒకవైపు దేవుడు అనే భావాన్ని సైన్సు దెబ్బతీస్తూ ఉంటే, మరోవైపు సైన్సు సమాధానాలు చెప్పలేని చీకటి కోణాల్లో దైవ భావన బతుకుతూ వచ్చింది.

స్టీఫెన్ హాకింగ్ సమాధానం

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, మన కాలపు మహామేధావి స్టీఫెన్ హాకింగ్ ఇటీవల తాను రాసిన పుస్తకం "ది గ్రాండ్ డిజైన్"లో విశ్వసృష్టికి సంబంధించి తుది సమాధానం చెప్పాడు. తుది సమాధానం అని ఎందుకంటున్నారంటే భౌతిక శాస్త్ర మౌలిక సూత్రాల్లోకి వెళ్లి ఆయన ఈ సమాధానాన్ని రాబట్టాడు. కొద్ది రోజుల్లో విడుదల కానున్న ఈ పుస్తకంలోని పలు అంశాలను ఇటీవల టైమ్స్ ఆఫ్ లండన్ పత్రికలో ప్రచురించారు. గతంలో హాకింగ్ రాసిన "కాలం సంక్షిప్త చరిత్ర" (ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్)లో ఆయన ఈ విశ్వం నిర్మాణాన్నీ, నడకనూ వివరించగా ప్రస్తుత గ్రంథంలో విశ్వ ఆవిర్భావం ఎలా జరిగిందో చెప్పాడు. ఈ విశ్వాన్ని దేవుడు సృష్టించలేదు. మన విశ్వం ప్రకృతి సూత్రాలను అనుసరించి ఆవిర్భవించి, నడుస్తోంది అని హాకింగ్ చెప్పాడు. అయితే ఈ సూత్రాలు ఎక్కడి నుండి వచ్చాయి? దీనికి సంబంధించిన ప్రశ్నను తన గత పుస్తకం 'కాలం సంక్షిప్త చరిత్ర' లోనే హాకింగ్ వేశాడు. శాస్త్రవేత్తలు గనుక ప్రకృతికి సంబంధించిన అత్యంత ప్రాథమిక సూత్రాలను తెలుసుకోగలిగితే వారు 'దేవుని మెదడును పట్టుకున్నట్లే' అని ఆయన రాశాడు. అంటే ఆయన దేవుడు కాదు భౌతిక శాస్త్ర ప్రాథమిక సూత్రాలే విశ్వ సృష్టికి కారణం అని పేర్కొన్నాడు. ఇప్పుడు తన సరికొత్త పుస్తకంలో ఆ అత్యంత ప్రాథమిక సూత్రమేమిటో హాకింగ్ చెప్పాడు. భౌతిక శాస్త్రవేత్తలు పదార్థ రూపాన్ని వివరించేందుకు

రూపొందించిన ఎం-సిద్ధాంతమే ఈ ప్రాథమిక సూత్రమని ఆయన వివరించాడు. ఎం-సిద్ధాంతం ఈ విశ్వసృష్టికి కారణమైన అన్ని రకాల ప్రాథమిక కణాలు, శక్తుల లక్షణాలను తెలియజేసే సూత్రం. విశ్వసృష్టి ఎలా జరిగిందో అది వివరిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని గనుక ప్రయోగాలద్వారా నిరూపించడం జరిగితే అప్పుడు విశ్వసృష్టికి సంబంధించి మతాలు చెప్పే సిద్ధాంతాలకు పూర్తిగా తెరపడుతుంది. ఇంతకీ ఏమిటీ ఎం-సిద్ధాంతం? దీని గురించి తెలుసుకోవాలంటే మనం విశ్వం పుట్టుక గురించి తెలిపే 'మహా విస్ఫోటనం' (బిగ్ బ్యాంగ్) గురించి తెలుసుకోవాలి.

బిగ్ బ్యాంగ్

విశ్వం పుట్టుక, దాని నిర్మాణం గురించి శాస్త్రవేత్తలు అనేక పరిశోధనల అనంతరం ఒక నమూనాను రూపొందించారు. దాని ప్రకారం... నేటికి 13,700 కోట్ల సంవత్సరాల క్రితం ఒక మహా విస్ఫోటనం (బిగ్ బ్యాంగ్)తో పదార్థం, స్థలం, కాలం ఒకేసారి పుట్టాయి. అదే విశ్వం. పదార్థం, స్థలం, కాలం మూడూ ఒకటే. ఒకటి లేకుండా మరొకటి ఉండదు. కనుక మనం పదార్థం అంటే ఈ మూడింటితో కూడినదిగా అర్థం చేసుకోవాలి.

విస్ఫోటనం సంభవించిన 'మరుక్షణం'లో విశ్వం అత్యంత సాంద్రతతో, అత్యంత వేడిగా ఉండేది. కాని 'అతికొద్ది సమయం' లోనే అంటే 'సెకనులో కొన్ని కోట్ల వంతు సమయం'లోనే అది చల్లబడడం ప్రారంభించింది. అప్పుడు పదార్థం క్వార్క్‌లు, ఎలక్ట్రాన్లు అనే ప్రాథమిక కణాలుగా ఏర్పడింది. ఈ కణాలు విశ్వంలో పదార్థ నిర్మాణానికి ఇటుకలు వంటివి. క్వార్క్‌ల జీవిత కాలం సెకనులో కొన్ని కోట్ల వంతు మాత్రమే. అంత తక్కువ సమయంలోనే అవి ప్రోటాన్లు, న్యూట్రాన్లుగా మారిపోయాయి. ఈ ప్రోటాన్లు, న్యూట్రాన్లు కలిసి పరమాణు కేంద్రకాలుగా మారాయి. తరువాత పదార్థం మరింత విస్తరించి చల్లబడడం వల్ల పరమాణు కేంద్రకాలతో ఎలక్ట్రాన్లు కలిసి తొలి పరమాణువులు (ఆటమ్స్) ఏర్పడినాయి. పరమాణువులు ఏర్పడ్డానికి 3,80,000 సంవత్సరాలు పట్టిందని అంచనా. ముందుగా హైడ్రోజన్, హీలియం వాయువుల పరమాణువులు ఏర్పడినాయి. అందుకే నేటికీ విశ్వంలో ఈ రెండు వాయువులే అధిక శాతంలో ఉన్నాయి. మరో 16 లక్షల సంవత్సరాలు గడిచేసరికి ఈ వాయువులు ఒక్కోచోట పోగుపడి నక్షత్రాలు, గెలాక్సీలుగా ఏర్పడినాయి. దాంతో విశ్వ పదార్థంపై గురుత్వాకర్షణ శక్తి అదుపు ఏర్పడింది. నక్షత్ర కేంద్రాల్లో క్రమంగా మరింత బరువైన కర్బనం, ఆక్సిజన్, ఇనుము వంటి మూలకాల పరమాణువులు ఏర్పడ్డాయి. ఈ పరమాణువుల కలయిక వల్ల అణువులు ఏర్పడినాయి. కొన్ని నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాల్లో ఇటువంటి పెద్దపెద్ద అణువుల నుండి జీవులు ఏర్పడినాయి. మనకు తెలిసి అటువంటి జీవులు అభివృద్ధి చెందిన గ్రహం భూమి మాత్రమే. ఈ జీవుల నుండి పరిణామ క్రమంలో ఆలోచనా పరులైన మానవులు ఏర్పడ్డారు. మానవులు విజ్ఞానవంతులై ఈ విశ్వాన్ని గురించి పరిశోధించడం ప్రారంభించారు.

తెలియని పదార్థమే ఎక్కువ

ఇంతవరకు బాగానే ఉంది. కాని శాస్త్రవేత్తలకు అంతుబట్టని విషయం ఒకటి ఉంది. ఈ విశ్వాన్ని పరిశోధిస్తున్నప్పుడు మనం గ్రహించగలిగే పదార్థం అంతా కలిపితే...అంటే గ్రహాలూ, నక్షత్రాలూ, గెలాక్సీలు, వాటి మధ్య విస్తరించిన వాయుపదార్థం అంతా కలిపితే మొత్తం విశ్వపదార్థంలో 4 శాతం మాత్రమే ఉంది. మరి మిగిలిన 96 శాతం ఎక్కడుంది? మనకు తెలియదు. ఖగోళ భౌతిక శాస్త్రవేత్తల లెక్కల ప్రకారం మనకు కనిపించని ఈ 96 శాతం పదార్థంలో 70 శాతం శక్తి రూపంలోనూ, 26 శాతం పదార్థ రూపంలోనూ ఉంది. ఈ అగోచర శక్తిని 'డార్క్ ఎనర్జీ' అన్నారు. అగోచర పదార్థాన్ని 'డార్క్ మేటర్' అన్నారు. ఇవి విద్యుదయస్కాంత శక్తిని ప్రసరించవు గనుక అవి మన కంటికి ఏ విధంగానూ కనిపించవు. వాటి గురుత్వాకర్షణ శక్తి ద్వారా మాత్రమే మనం వాటిని గుర్తించగలం. విశ్వం యొక్క పరిణామంలో ఈ డార్క్ మేటర్, డార్క్ ఎనర్జీ యొక్క పాత్ర ఏమిటో ఇప్పటికీ శాస్త్రవేత్తలకు తెలియదు. కాని 96 శాతం ఉన్న ఈ అగోచర విశ్వంలోనే మన భౌతిక శాస్త్రానికి అందని అనేక విషయాలున్నాయని భావిస్తున్నారు.


తోబుట్టువులతో చిన్నారి హాకింగ్


వ్యాధి సోకకముందు...

విశ్వ నమూనాలో మిస్సింగు లింకులు

ఇక మనకు తెలిసిన విశ్వపరిణామ క్రమంలో శాస్త్రవేత్తలకు తెలియని కొన్ని విషయాలు ఉన్నాయి. ఏమిటా మిస్సింగు లింకులు? దీని గురించి తెలుసుకోవాలంటే శాస్త్రవేత్తలు రూపొందించిన విశ్వ నమూనా ఏమిటో తెలుసుకోవాలి. మాక్స్ ప్లాంక్ రూపొందించిన క్వాంటమ్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ యొక్క సాపేక్ష సిద్ధాంతాల మేలుకలయికతో విశ్వ నిర్మాణ నమూనా రూపొందించబడింది. దీన్ని 'స్థిర నమూనా' (స్టాండర్డ్ మోడల్) అంటున్నారు. దీని ప్రకారం.... విశ్వమంతా 24 రకాల ప్రాథమిక పదార్థ కణాలు, 4 రకాల ప్రాథమిక శక్తులతో నిర్మితమైంది. ప్రాథమిక కణాల్లో క్వార్కులు, లెప్టాన్లు అనేవి పరమాణు నిర్మాణంలో పాల్గొంటాయి. బాసన్లు అనేవి ఈ ప్రాథమిక కణాలకు శక్తిని చేరవేస్తాయి

6 రకాల క్వార్కులు: అప్, డౌన్, బోటమ్, టాప్, స్ట్రేంజ్, చార్మ్.

6 రకాల లెప్టాన్లు : ఎలక్ట్రాన్, ఎలక్ట్రాన్ న్యూట్రినో, మువోన్, మువోన్ న్యూట్రినో, టావు, టావు న్యూట్రినో

4 రకాల శక్తులు: బలహీన శక్తి, బలమైన శక్తి, విద్యుదయస్కాంత శక్తి, గురుత్వాకర్షణ శక్తి

12 రకాల బాసన్లు (శక్తిని మోసుకుపోయే ప్రాథమిక కణాలు): *ఫోటాన్లు, (విద్యుదయస్కాంత శక్తి), డబ్ల్యు+, డబ్ల్యు-, జెడ్ బాసన్లు (బలహీన శక్తి), 8 రకాల గ్లువోన్స్ (బలమైన శక్తి), గ్రావిట్రాన్లు (భూమ్యాకర్షణ శక్తి)*

క్వార్కులు, లెప్టాన్లు పరమాణు నిర్మాణంలో పాల్గొంటాయి. బాసన్లు ప్రాథమిక శక్తులకు అనుబంధంగా ఉంటూ వాటినుండి శక్తిని ఇతర ప్రాథమిక కణాలకు చేరవేస్తూ ఉంటాయి.. అంటే పదార్థం శక్తిగా, శక్తి పదార్థంగా మారడానికి ఈ

హాకింగ్ జీవితం

జీవించిఉన్న భౌతిక శాస్త్రవేత్తల్లో అత్యంత ప్రతిభావంతుడిగా ప్రఖ్యాతి పొందిన హాకింగ్ శారీరకంగా కదలలేని పరిస్థితుల్లోనే అనేక పరిశోధనలు గావించి మహత్తర ఆవిష్కరణలు చేశారన్న విషయం తెలుసుకుంటే మనకు ఆశ్చర్యం వేస్తుంది. ఆయన రాసిన 'కాలం సంక్షిప్త చరిత్ర' కోటి కాపీలు అమ్ముడుపోవడమే కాదు, ప్రజల్లో ఖగోళ భౌతిక శాస్త్రం పట్ల గొప్ప ఆదరణ పెంపొందించింది. ఈ గ్రంథం ఆధారంగా అదే పేరుతో సినిమా కూడా తీశారు. గ్రంథం మాదిరిగా సినిమా కూడా ఆదరణ పొందింది. కాలం ప్రారంభం, కృష్ణ బిలాలు (బ్లాక్‌హోల్స్), సింగులారిటీ వంటి విషయాలపై ఆయన పరిశోధనలు సాగాయి. 1968–70 కాలంలో ఆయన "సింగులారిటీ థీరమ్" ప్రతిపాదిస్తూ పత్రాన్ని రూపొందించారు. 1974లో పేలిపోతున్న బ్లాక్ హోల్స్‌లో క్వాంటమ్ ఎవాపరైజేషన్ భావాలను రూపొందించారు. దీనికి "హాకింగ్ రేడియేషన్" అని పేరుపెట్టారు. ఇవన్నీ చాలా గొప్ప శాస్త్రీయ ఆవిష్కరణలు. 'కాలం సంక్షిప్త చరిత్ర'లో ఆయన పేర్కొన్న అనేక అంశాలను గణిత శాస్త్ర సూత్రీకరణల ద్వారా నిరూపించాడు. కాలం ప్రారంభంలో విశ్వ నమూనాను తయారుచేశారు. బ్లాక్‌హోల్ పరిశోధనలకుగాను ఆయనకు నోబుల్ బహుమతి రావాలి. కాని ఏ సూత్రమైనా ప్రయోగాల ద్వారా నిరూపితమైతేనే నోబుల్ బహుమతి ఇవ్వాలన్న నిబంధన ఉంది. హాకింగ్ సూత్రం ప్రయోగాత్మకంగా నిరూపించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ నిరూపితమైనా నిరూపించిన వారికి ఆ బహుమతి అందుతుంది. అందువల్ల హాకింగ్‌కు సాంకేతిక కారణాల రీత్యా నోబుల్ బహుమతి వచ్చే అవకాశం లేదు. బహుమతులతో నిమిత్తం లేకుండా హాకింగ్ పరిశోధనలు మానవాళి ఆలోచనల్లో తెచ్చిన మార్పులు ఎనలేనిది. 1942 జనవరి 8న ఇంగ్లండులోని ఆక్స్‌ఫర్డ్‌లో జన్మించిన హాకింగ్ వయస్సు ఇప్పుడు 68 ఏళ్లు. 30 ఏళ్ల పాటు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రాచార్యునిగా పనిచేశారు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయన పదవీ విరమణ చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక మనవరాలు ఉన్నారు.



భార్య జేన్‌తో హాకింగ్

హాకింగ్ తల్లి ఇసబెల్ హాకింగ్ బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు. అందువల్ల చిన్నప్పటినుండి హాకింగ్‌కు అభ్యుదయ భావాలు అబ్బాయి. 13వ ఏట హాకింగ్ తత్వవేత్త, గణిత శాస్త్రవేత్త బెర్ట్రాండ్ రస్సెల్‌ను ఆదర్శంగా తీసుకున్నాడు. కేంబ్రిడ్జ్‌లో చదువుతుండగానే తన 20వ ఏట జేన్ వైల్డ్‌తో ఆయనకు పరిచయం ఏర్పడి తరువాత వివాహానికి దారితీసింది. విశేషమేమంటే జేన్‌ను కలుసుకున్న రెండు మాసాలకే 1963 ఆరంభంలో ఆయనకు ఎఎల్ఎస్ అనే భయంకరమైన నరాల వ్యాధి ఉన్నట్లు తేలింది. ఎమ్యోట్రోఫిక్ లేటరల్ స్క్లెరోసిస్ అనే ఈ వ్యాధి సోకినవారు రెండేళ్లకన్నా ఎక్కువ కాలం బతకరు. మహా అయితే నాలుగేళ్ల కన్నా ఎక్కువ బతికినవారు ప్రపంచంలో లేరు. కాని హాకింగ్‌కు ఈ వ్యాధి వచ్చి ఇప్పటికి 47 ఏళ్లు అయింది. ఇదో గొప్ప విషయం. ఈ వ్యాధి సోకిన వారిలో ఒక్కో అంగం క్షీణించిపోతుంది. యువకునిగా ఉన్నప్పుడు గుర్రపు స్వారీ అంటే ఇష్టపడే హాకింగ్ క్రమంగా కాళ్లు, చేతులు, గొంతు పడిపోయాయి. చివరికి పూర్తిగా పక్షవాతం వచ్చి శరీరం కదపలేని స్థితికి చేరుకున్నారు. ఆయన మాట్లాడలేడు. ఎలక్ట్రానిక్ వాయిస్ సింథసైజర్ ద్వారా మాత్రమే ఏ విషయమైనా చెప్పగలుగుతాడు.జేన్‌తో వివాహం తన జీవితాన్ని మార్చేసిందని హాకింగ్ స్వయంగా చెబుతాడు. 1965లో జేన్‌తో హాకింగ్ వివాహం జరిగింది. సాహిత్యంలో డాక్టరేట్ పట్టా పొందిన జేన్ హాకింగ్‌కు అన్ని విధాలా అండగా నిలిచారు.

బాసన్లు తోడ్పడతాయన్నమాట. ఉదాహరణకు బలహీన శక్తితో పదార్థాన్ని ఇచ్చిపుచ్చుకునేవి డబ్ల్యు+, డబ్ల్యు–, జెడ్ బాసన్లు. బలమైన శక్తితో ఇచ్చిపుచ్చుకునేవి గ్లువోన్స్. ఇవి ఎనిమిది రకాలు. విద్యుదయస్కాంత శక్తితో ఇచ్చిపుచ్చుకునేవి ఫోటాన్లు. గురుత్వాకర్షణ శక్తిని మోసుకుపోయేవి గ్రావిట్రాన్లు. పరమాణు భాగాలైన ప్రోటాన్లు, న్యూట్రాన్లు వంటివన్నీ ఈ ప్రాథమిక కణాల కలయికతో ఏర్పడినవే. ఉదాహరణకు రెండు అప్ క్వార్క్‌లు, ఒక డౌన్ క్వార్క్‌ల బంధం వల్ల ప్రోటాన్ ఏర్పడుతుంది. ఇలాంటి రెండు ప్రోటాన్లు, రెండు న్యూట్రాన్ల కలయిక వల్ల హీలియం-4 పరమాణు కేంద్రకం ఏర్పడుతుంది. ఇలా వందలాది పరమాణు భాగాలు ఏర్పడతాయి. ఈ మొత్తం ప్రాథమిక కణాలను ఒకదానితో ఒకటి కలిపి ఉంచే ఒక విశ్వ శక్తి ఉందని పీటర్ హిగ్స్ అనే ఆయన కొన్ని భౌతిక శాస్త్ర లెక్కల ద్వారా సిద్ధాంతీకరించాడు. ఆయన పేరుతో దాన్ని హిగ్స్ ఫీల్డ్ అని పిలుస్తున్నారు. ఈ హిగ్స్ ఫీల్డ్ నుండి పదార్థాన్ని ప్రాథమిక కణాలకు సమకూర్చే బాసన్లు కూడా ఉన్నాయని ఆయన చెప్పాడు. వాటిని హిగ్స్ బాసన్లు అంటున్నారు. అంటే విశ్వంలోని ప్రాథమిక కణాలకు పదార్థాన్ని ఇచ్చే కణాలే హిగ్స్ బాసన్లన్న మాట.

"దేవుడు కణాలు"

హిగ్స్ బాసన్లను మీడియాలో 'దేవుడు కణాలు' అని పిలుస్తున్నారు. నిజానికి ఈ బాసన్లకూ దేవునికీ సంబంధం లేదు కాని లియోన్ లెండర్‌మాన్ అనే శాస్త్రవేత్త తను రాసిన గ్రంథానికి పెట్టిన పేరు నుండి ఈ కణాలను దేవుని కణాలు అని పిలవనారంభించారు. ఆయన గ్రంథం పేరు: "దేవుని కణాలు: విశ్వం సమాధానమైతే మరి ప్రశ్న ఏమిటి?" పేరు బాగుంది గనుక పుస్తకాలు బాగా అమ్ముడయ్యాయి. దీనివల్ల మీడియాలో ప్రచారం లభించి ప్రాథమిక పదార్థ కణాల భౌతిక శాస్త్రం పట్ల ప్రజల్లో ఆసక్తి రేకెత్తింది. కాని చాలా మంది శాస్త్రవేత్తలు హిగ్స్ బాసన్స్‌కు దేవుని కణాలు (గాడ్ పార్టికిల్స్) అన్న పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నారు. నిజానికి హిగ్స్ బాసన్స్ అనేవి దేవుడు అనే భావాన్ని పూర్తిగా నిర్మూలించడానికి తోడ్పడతాయి. విషయమేమంటే మిగిలిన అన్ని ప్రాథమిక శక్తులు, ప్రాథమిక కణాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. కాని హిగ్స్ బాసన్లను మాత్రం ఇంతవరకు కనుగొనలేదు. స్విట్జర్లాండులోని లార్జ్ హాడ్రన్ కొలైడర్ లోనూ, చికాగోలోని ఫెర్మిలాబ్‌లోనూ ప్రాథమిక కణాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలో హిగ్స్ బాసన్లను కనుగొనగలమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

హిగ్స్ బాసన్స్ కనుగొంటే విశ్వానికి సంబంధించిన శాస్త్రీయ నమూనాలో ఒక పెద్ద మిస్సింగు లింకు దొరికినట్లేనని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే ఒకవేళ హిగ్స్ బాసన్స్ ఉన్నా వాటి జీవిత కాలం సెకనులో కోటివంతులకన్నా తక్కువ మాత్రమే. నిజానికి ప్రాథమిక పదార్థ కణాల్లో అనేకం స్థిరత్వం లేనివే. శాస్త్రవేత్తలు వాటిలో చాలా వాటిని తొలుత ఖగోళ భౌతిక గణితం ద్వారా తెలుసుకుని తరువాత పరిశోధనల్లో ప్రత్యక్షంగా గుర్తించగలిగారు. మొత్తం విశ్వపదార్థానికి కారణమైన హిగ్స్ బాసన్స్‌ను కూడా లెక్క కట్టారు. ఈ లెక్క ప్రకారం

హిగ్స్ బాసన్‌లో ఎంత పదార్థం ఉంటుందో తెలుసుకున్నారు. ఇక వాటిని ప్రయోగాల ద్వారా నిరూపించడమొక్కటే మిగిలి ఉంది.

హిగ్స్ బాసన్లే కాకుండా మనకు ఇప్పటివరకు తెలియని పదార్థ కణాలు ఇంకా అనేకం ఉండే అవకాశాలున్నాయి. మహా విస్ఫోటనం సంభవించిన క్షణంలో అటువంటి కణాలు ఏర్పడి అదృశ్యమై ఉంటాయి. స్విట్జర్లాండ్‌లోని భూగర్భంలో ఐరోపా అణు పరిశోధనా సంస్థ (సెర్న్) ఆధ్వర్యంలో 50 దేశాలకు చెందిన 800 సంస్థల శాస్త్రవేత్తలు 17,000 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన లార్జ్ హాడ్రన్ కొలాయిడర్ (ఎల్‌హెచ్‌సి) ప్రయోగాల్లో ఇటువంటి అనేక రకాల ప్రాథమిక పదార్థ కణాలు కనుగొనబడవచ్చు. దాదాపు కాంతి వేగంతో పయనించే ప్రోటానులు ఈ కొలాయిడర్‌లో ఢీకొన్నప్పుడు అవి విచ్ఛిన్నమవుతాయి. ఈ విచ్ఛిన్నాలనుండి అనేక రకాల ప్రాథమిక పదార్థ కణాలు ఏర్పడతాయి. వీటి జీవిత కాలం సెకనులో కోటివంతుకన్నా తక్కువ ఉంటుంది. అంటే మనం ఊహించలేనంత తక్కువ కాలంలో అవి అదృశ్యమవుతాయన్న మాట. అంత తక్కువ కాలం జీవించే ఈ కణాలను ఫోటోలు తీయడం, వాటికి సంబంధించిన భౌతిక లక్షణాలను గ్రహించడం ఒక పెద్ద, మహత్తర ప్రయోగం. ఈ ప్రయోగాల్లో హిగ్స్ బాసన్స్ వంటి కణాలు కనుగొనబడితే విశ్వ పరిణామానికి సంబంధించి శాస్త్రవేత్తలు రూపొందించిన నమూనాకు బలం చేకూరుతుంది. అలా కాకపోతే ఈ నమూనాలో ఇంకా మిస్సింగు లింకుల కోసం వేట కొనసాగించాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఈ పరిశోధనల్లో శాస్త్రవేత్తల విశ్వనమూనాను తిరస్కరించే ఆవిష్కరణలు కూడా జరగవచ్చు. ఉదాహరణకు ఇంతకు ముందే చెప్పినట్లు అగోచరమైన 96 శాతం విశ్వానికి సంబంధించిన సమాచారంలోకి వెళితే అవి మన భౌతిక శాస్త్ర సూత్రాలకు అనుగుణంగా ఉండొచ్చు. లేక వాటిని తిరస్కరించవచ్చు. అప్పుడు మనం విశ్వనమూనానే తిరగరాయవలసి రావచ్చు.

ఎం- సిద్ధాంతం

ప్రాథమిక కణాలు, ప్రాథమిక శక్తులు ఏవిధంగా పనిచేస్తాయి... పదార్థం-శక్తి ఒక రూపం నుండి మరో రూపానికి ఎలా మారుతాయి...విశ్వం మనకు మూడు తలాలుగా (త్రీ డైమన్షనల్) అంటే పదార్థం, కాంతి లేక గురుత్వాకర్షణగా ఎలా కనిపిస్తుంది అన్న విషయాన్ని గణిత సూత్రాల ద్వారా వివరించేదే ఎం-సిద్ధాంతం. అంటే పదార్థానికి మూలం ఏమిటి అనేదానికి అంతిమ సమాధానమే ఎం-సిద్ధాంతమన్న మాట.

ప్రాథమిక కణాలైన క్వార్క్‌లు, లెప్టాన్లు ఎలా ఉంటాయి? గణిత సూత్రం ద్వారా మాత్రమే దాని ఉనికిని వివరించగలం. ఈ ప్రాథమిక కణాల ఉనికిని వివరించే సూత్రాలనే 'స్ట్రింగ్ సిద్ధాంతం' అంటున్నారు. పదార్థం-శక్తి యొక్క అత్యంత ప్రాథమిక నిర్మాణ భాగాన్ని ఒకే తలంలో ఉండే 'స్ట్రింగ్స్' (దారం)గా గుణించారు. అంటే దీనికి పొడవు మాత్రమే ఉంటుంది. కాని ఎత్తు, వెడల్పు ఉండవు. మొత్తం విశ్వం ఒకే తలం (డైమెన్షన్)లో కాకుండా అనేక తలాల్లో ఉన్నదని ఈ సిద్ధాంతం చెపుతుంది. మనకు మూడు తలాల గురించి తెలుసు. ఎత్తు, పొడవు, వెడల్పు. వీటికి కాలం కూడా కలిపితే విశ్వాన్ని మనం నాలుగు తలాల్లో (ఫోర్ డైమెన్షన్) పరిశీలించగలం. కాని శాస్త్రవేత్తలు 1980వ దశకంలో మనకు కనిపించని మరో ఏడు తలాలను కనుగొన్నారు. మొత్తం 11 తలాల్లో (11 డైమన్షనల్ స్పేస్) విశ్వం విస్తరించి ఉంది. శాస్త్రవేత్తలు సృష్టించిన నమూనా ప్రకారం 'స్ట్రింగ్స్' (దారాలు) అనేక తలాల్లో ప్రకంపిస్తూ (వైబ్రేటింగ్) ఉంటాయి. అవి ఎలా ప్రకంపిస్తున్నాయి అనే దాన్ని బట్టి అవి పదార్థం, కాంతి, లేక గురుత్వాకర్షణ రూపాల్లోని ఏ రూపంలో ఉంటాయో నిర్ణయమవుతుంది. అంటే అది పదార్థ రూపంలో ఉంటుందా, లేక శక్తి రూపంలో ఉంటుందా లేక ఈ రెండు రూపాల్లో కూడా ఏ స్థితిలో ఉంటుంది అన్నది స్ట్రింగ్స్ యొక్క ప్రకంపనల మీద ఆధారపడి ఉంటుందన్న మాట.

తల్లి ఇసబెల్ ఒడిలో బుల్లి హాకింగ్

అయితే ఇక్కడ కూడా ఒక చిక్కు వచ్చిపడింది. అనేక మంది భౌతిక శాస్త్రవేత్తలు అనేక రకాల స్ట్రింగ్ సిద్ధాంతాలు కనిపెట్టారు. ఒక్కో స్ట్రింగ్ ప్రకంపించే తలాల్లో తేడాలను బట్టీ, వాటి లక్షణాలను బట్టీ (కొన్ని కొనలు విడిగా ఉన్నవి, కొన్ని కొనలు మూసుకున్నవి ఇలా...) అనేక రకాల స్ట్రింగ్ సిద్ధాంతాలు బయలుదేరాయి. ఇలా మొత్తం మీద అయిదు రకాల స్ట్రింగ్ సిద్ధాంతాలు రూపొందాయి. విశేషమేమంటే ఈ సిద్ధాంతాలన్నీ సరైనవేనని తేలింది. ఇది శాస్త్రవేత్తలను చీకాకు పరిచే అంశం. ఒకదాన్ని వివరించేందుకు ఒకదానితో ఒకటి పొసగని గణిత సూత్రాలు ముందుకొచ్చాయి. దాంతో 1990 మధ్యలో ఎడ్వర్డ్ విట్టెన్ అనే శాస్త్రవేత్త ఇతరులతో కలిసి ఈ సమస్యకు పరిష్కారం చూపారు. వారి సూత్రం ప్రకారం అయిదు రకాల స్ట్రింగ్ సిద్ధాంతాలు కూడా ఒకే విషయాన్ని అయిదు కోణాల్లో వివరిస్తున్నాయి. ఈ అయిదు కోణాలనూ కలిపి వారు ఒక కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అదే ఎం-సిద్ధాంతం. ఎం అంటే ఇక్కడ మెంబ్రేన్ (పొర) అని. దీనికి 'మాట్రిక్స్' అనీ, 'మదర్' అనీ, మాన్‌స్టర్, మిస్టరీ, మ్యాజిక్..ఇలా చాలా పేర్లు పెట్టారు. అంటే అనేక దారాలతో ఒక గుడ్డను తయారు చేసినట్లు అన్ని రకాల స్ట్రింగ్ సిద్ధాంతాలనూ కలిపి వారు మెంబ్రేన్-సిద్ధాంతం తయారు చేశారన్న మాట. దాన్ని వాళ్లు ఇలా నిర్వచించారు: "స్ట్రింగ్స్ అనేవి వాస్తవంగా 11 తలాల విశ్వంలో ప్రకంపించే... రెండు తలాల పొరలోని ఒక తలం గల ముక్కలు".

ఎం-సిద్ధాంతం ఇంకా సంపూర్ణం కాలేదు. కాని ప్రపంచంలోని శాస్త్రవేత్తలంతా దానితో ఏకీభవిస్తున్నారు. కారణమేమంటే, విశ్వనిర్మాణానికి సంబంధించి క్వాంటమ్ సిద్ధాంతం, గురుత్వాకర్షణ సిద్ధాంతం చెప్పలేకపోతున్న అనేక సమస్యలను ఈ సిద్ధాంతం పరిష్కరిస్తోంది. అయితే గణిత సూత్రాల ఆధారంగా నిర్మితమైన ఎం-సిద్ధాంతం ప్రయోగాత్మకంగా నిరూపితం కావాల్సి ఉంది. అప్పుడే సైన్సు దాన్ని పూర్తిగా అంగీకరిస్తుంది. కాని ప్రస్తుతం మానవాళివద్ద నున్న సాంకేతిక పరిజ్ఞానంతో దాన్ని నిరూపించడం కష్టం. ఎందుకంటే దాన్లో పేర్కొన్న సమయాలను కొలవాలంటే మనం అంతరిక్షంలో మహాభారీ పరిశోధనా శాలలు పెట్టాలి.

స్టీఫెన్ హాకింగ్‌తో సహా భౌతిక శాస్త్రవేత్తలంతా ఈ ఎం-సిద్ధాంతాన్ని అంతిమ సిద్ధాంతంగా చెబుతున్నారు. 'అన్నిటికి సంబంధించిన సిద్ధాంతం' అని జపాన్ భౌతిక శాస్త్రవేత్త మిచియో కకు దీని గురించి పేర్కొన్నారు. విశ్వాన్ని దేవుడు సృష్టించాడా, లేక దానికదే సృష్టించబడిందా అంటే విశ్వం ఎవరిచేతా సృష్టించబడలేదు. కొన్ని ప్రాథమిక భౌతిక శాస్త్ర సూత్రాల ఆధారంగా ఆవిర్భవించి, నడుస్తోంది అని హాకింగ్ చెప్పాడు. ★

కథ

పుత్రేషణి

- గొనుగుంట మురళీకృష్ణ

"బుజ్జిగాడేడీ! బంగారుకొండేడీ! అందాల చందమామేడీ?" ఆటలాడిస్తూ చంటిపిల్లాడికి స్నానం చేయిస్తోంది సీతమ్మ.

అప్పటిదాకా ఎండకి అల్లాడిపోయిన పసివాడు చల్లటి నీళ్ళు ఒంటిమీద పడగానే బోసినవ్వులు నవ్వుతూ కేరింతలు కొడుతున్నాడు. ఎదురుగా మట్టి అరుగుమీద కూర్చుని నవ్వు మొహంతో వీళ్ళ వంకే చూస్తోంది లక్ష్మి.

సీతమ్మ బాబుకి స్నానం చేయించి, ఒళ్ళో కూర్చోబెట్టుకుని మెత్తటి టవల్‌తో తుడుస్తోంది.

"నీకు నేను ఏమవుతాను? 'మమ్మీ' అను" అంది. ఎనిమిది నెలల పిల్లాడు వచ్చీరాని మాటలతో "అమ్మీ" అన్నాడు. వాడి మాటలకు సీతమ్మ పరవశించిపోయింది.

"నా బుజ్జోడు కాన్వెంటులో ఇంగ్లీషు చదువులు చదువుతాడు. పెద్దయిం తర్వాత కలెక్టరయి నన్ను కారులో ఎక్కించుకుని తిప్పుతాడు" చెప్పుకుపోతోంది.

పిట్టగోడ అవతల బావిలో నీళ్ళు తోడుకుంటూ ఇదంతా చూస్తున్న పక్కింటావిడ "సీతా! చెట్టుకి పువ్వు అందం. ఆడదానికి బిడ్డ అందం. ఇప్పుడు తెలియని వాళ్ళెవరైనా చూస్తే ఆ పిల్లాడు నీస్వంత కొడుకు కాదు, నీ చెల్లెలికొడుకంటే ఎవరూ నమ్మరు" అంది.

సీతమ్మ బాబుకి బట్టలేసి పౌడర్ రాస్తోంది. పౌడర్ రాస్తూ, తల దువ్వుతూ బాబుని తాకేటప్పుడు కలిగే అనిర్వచనీయమైన ఆనందం ముఖంలో ప్రతిఫలిస్తోంది.

"చెల్లెలు మాత్రం పరాయిదా? మా పిన్నమ్మ కూతురేగా!" లక్ష్మి వంక చూసి నిండుగా నవ్వుతూ అంది.

అది బాగా డెవలప్డ్ ఏరియా అవటం వలన పనివాళ్ళు కూడా స్వచ్ఛంగానే మాట్లాడతారు. వాళ్ళ మాటల్లో యాస అంతగా కన్పించదు. ఆమె మాటలకు లక్ష్మి కూడా నవ్వింది.

ఆరు నెలల క్రితం లక్ష్మి, భర్త రాంబాబుతో, చంటిపిల్లాడితో కలిసి సీతమ్మ ఇంటికి వచ్చింది. రాంబాబు ఆటో తోలుతుంటాడు. ఆరోజు రాత్రి లారీ స్పీడుగా ఆటోని రాసుకుంటూ వెళ్ళింది. రాంబాబు ఆటోని చటుక్కున పక్కకు తిప్పేశాడు. ఆటో పల్లంలోకి రెండు పిల్లి మొగ్గలు వేసింది. రాంబాబు కాళ్ళకి, చేతులకి బలమైన దెబ్బలు తగిలాయి. కుడి చెయ్యి ఫ్రాక్చర్ అయింది. ప్రయాణీకులకి కూడా గాయాలు అయ్యాయి.

చూడటానికి హాస్పటల్‌కి వెళ్ళిన సీతమ్మ, ఆమె భర్త రాజయ్యకి లక్ష్మి కన్నీరు మున్నీరు అవుతూ కన్పించింది. లక్ష్మికి వెనకా ముందు ఎవరూ లేరు. సీతమ్మ లక్ష్మిని ఓదార్చింది. కాలు, చెయ్యి బాగుపడేదాకా తన ఇంట్లో ఉంచుకుంటానని చెప్పింది. రాజయ్య అభ్యంతరం చెప్పలేదు.

భర్త, పిల్లాడితో కలసి అక్క ఇంటికి వచ్చింది. లక్ష్మి. రాజయ్య రిక్షా తొక్కుతాడు. సీతమ్మ నాలుగిళ్ళలో పాచిపని చేస్తుంది. ఇప్పుడు చెల్లెలి కుటుంబ భారం కూడా పడింది. సీతమ్మ ఇంకో నాలుగిళ్ళలో పని కుదుర్చుకుంది. రాజయ్య రోజూ ఉదయం పదింటికి వెళ్ళి, ఐదింటికి వచ్చేవాడు. ఇప్పుడు ఉదయం ఎనిమిదింటికి వెళ్ళి, రాత్రి తొమ్మిదింటికి వస్తున్నాడు.

లక్ష్మి భర్తను చూసుకుంటూ అక్కడి ఇంటి పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూంది. సీతమ్మకి పిల్లలు లేరు. బాబు వచ్చిన తర్వాత ఇంట్లోకి సందడి వచ్చింది. వాడు తప్పటడుగులు వేస్తూ ఇల్లంతా తిరుగుతూంటాడు. ఇంట్లో వస్తువులన్నీ చెల్లా చెదురుగా పడేస్తాడు. సీతమ్మ విసుక్కోకుండా మళ్ళీ సర్దుకుంటుంది.

వాడికి స్నానం చేయించటం, అన్నం తినిపించటం తనే చేస్తుంది. రాజయ్యకి కూడా పిల్లలంటే ఇష్టమే. భార్యని, బాబుని రిక్షాలో ఎక్కించుకుని రోజూ షికారుకి తీసుకువెళతాడు. సీతమ్మ, వాడిని తన పక్కలోనే పడుకోబెట్టుకుంటుంది.

రాజయ్య ఉదయం పూట పనిలోకి వెళ్ళేటప్పుడు బాబు చేత టాటా చెప్పిస్తుంది సీతమ్మ. బాబు చేత తనని 'మమ్మీ' అనీ రాజయ్యని 'డాడీ' అని అలవాటు చేసింది. బాబు వచ్చీ రాకుండా "డాడీ" అంటూంటే రాజయ్య గుండె ఆనందంతో నిండిపోతుంది.

సీతమ్మ బాబుకోసం ప్రతిరోజూ ఏదో ఒక లిస్ట్ చెపుతుంది. కింద నడిస్తే కాళ్ళు మట్టవుతాయని సాక్సులు తెమ్మని, పౌడర్ డబ్బా తెమ్మని, ఆటబొమ్మలు తెమ్మని చెపుతుంది. రాజయ్య రోజంతా రెక్కలు ముక్కలు చేసుకుని రిక్షా లాగి వచ్చే సంపాదన బొటా బొటీగా సరిపోతుంది. పైగా వీటన్నిటినీ కొనాలంటే డబ్బు చాలా అవుతుంది. అయినా కాదనలేక ఎంత కష్టపడైనా ఏదో ఒకటైనా తీసుకు వస్తాడు.

రాంబాబుని నెలకొకసారి డాక్టర్ చేత చెకప్ చేయించాలి. ప్రతిరోజూ రెగ్యులర్‌గా మందులు వాడాలి. రాజయ్య, రాంబాబుని డాక్టర్‌కి చూపించి జాగ్రత్తగా ఇంటికి తెస్తూంటాడు.

రెండు గదులు పూరిల్లు వాళ్ళది. ఒక గది రాంబాబు వాళ్ళకి ఇచ్చి, మరొక గదిలో సీతమ్మ, రాజయ్య ఉంటారు. ఇరుకు గదులైనా వాళ్ళు ఇచ్చిన స్వేచ్ఛ వలన విశాలంగానే అనిపిస్తుంది లక్ష్మికి.

అక్క, బావ చూపే ఆదరాభిమానాలకి మొదట ఎంతో

పొంగిపోయింది. లక్ష్మి, బాబు సీతమ్మకి ఎక్కువగా అలవాటు పడటం, ఆమె 'మమ్మీ' అని పిలిపించుకోవటం రాను రాను బాధాకరంగా అన్పించసాగింది.

ఈ రోజు పక్కింటామె అన్న మాటలు వినగానే లక్ష్మి మనసంతా ఎలాగో అయిపోయింది. బాబు తనకి దూరమౌతున్నట్లుగా ఉంది.

సీతమ్మ నులక మంచం మీద బొంత పరిచి బాబును పడుకోబెట్టి పనిచేసుకోవటానికి ఇంట్లోకి వెళ్ళింది. లక్ష్మి ఆలోచిస్తూ చాలాసేపు అరుగుమీదే కూర్చుండిపోయింది.

కొంచెం సేపయిన తర్వాత లేచి తన గదిలోకి వెళ్ళింది. రాంబాబు పడుకుని ఉన్నాడు. లక్ష్మి తన మనసులో బాధంతా భర్తతో చెప్పింది. రాంబాబు మౌనంగా విన్నాడు.

"ఇలాగే కొన్నాళ్ళు ఉంటే మన బిడ్డ మనకి దూరమైపోతాడు. ఇప్పటికే వాళ్ళకి బాగా మాలిమి అయిపోయాడు. కొన్నాళ్ళు మీ మేనత్త వాళ్ళింటికి పంపితే ఎలా ఉంటుంది?" అన్నది.

"నేను కొంచెం లేచి కుర్చోగలుగుతున్నాను కానీ, ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఈ పరిస్థితులలో బాబుని పంపించివేస్తే వాళ్ళకి కోపం వచ్చి మనల్ని వెళ్ళిపోమంటే ఎక్కడికి వెళతాం? ఎలా బతుకుతాం? మా మేనత్త సంగతి తెలియనిదేముంది? తన ఇంట్లో మంచినీళ్ళు తాగితే, తన సొమ్మంతా పోయినట్లు సాధిస్తుంది" అన్నాడు రాంబాబు.

లక్ష్మి కూడా మౌనంగా ఉండిపోయింది. కొంచెంసేపు ఆలోచించి, "సరేకానీ! ఇంకొన్నాళ్ళు ఓర్చుకుని ఉందాం" అన్నది.

ఈ సంభాషణ ఏదీ సీతమ్మ కానీ, రాజయ్య కానీ వినలేదు. ఎప్పటిలాగే ఉన్నారు. వాళ్ళు చూపే ఆదరణతో, ప్రేమాభిమానాలతో రాంబాబు త్వరగానే కోలుకున్నాడు. వీళ్ళు వచ్చి సంవత్సరమైంది.

లక్ష్మి, రాంబాబు తిరిగి వెళ్ళటానికి రడీ అయ్యారు. సీతమ్మ ఉన్నంతలోనే కొత్త చీర, పూలు,

పండ్లు కొని బొట్టు పెట్టి ఇచ్చింది. చెల్లెల్ని కౌగలించుకుంది. బాబుని వదలలేక, వదలలేక వదిలింది. వాళ్ళని రిక్షా ఎక్కించుకుని బస్టాండు దగ్గర దింపాడు రాజయ్య.

టౌన్‌కి స్వంత ఇంటికి వెళ్ళిన తర్వాత రాంబాబుకి దశ తిరిగింది. ప్రమాదానికి ముందే ఆటో ఇన్సూరెన్స్ చేయించాడు. ఇన్సూరెన్స్ డబ్బు వచ్చింది. అవి బ్యాంక్‌లో డిపాజిట్ చేసి లోను తీసుకుని కొత్తగా ఆటో కొన్నాడు. లక్ష్మికి అంగన్‌వాడీ స్కూల్లో ఆయాగా ఉద్యోగం వచ్చింది. ఇద్దరికీ ఆదాయం పెరిగింది. ఆరోగ్యం బాగుపడింది.

లక్ష్మీ వాళ్ళు వెళ్ళి చాలా రోజులైంది. సీతమ్మకి బాబు ప్రతిరోజూ గుర్తొస్తున్నాడు. ఒక్కసారి చూసివద్దామని బయలుదేరారు భార్యాభర్తలు.

సడన్‌గా వచ్చిన అక్కాబావను చూసి తడబడిపోయింది లక్ష్మి. రాంబాబు ఆర్థిక స్థితి వెనుకటి కంటే మెరుగుయింది. రిక్షా తొక్కుకునే ఈ పేదవాడు తన బంధువని చెప్పుకోవటానికి నామోషీగా ఉంది. అతనికి ఎక్కువగా మాట్లాడకుండా అంటీముట్టనట్లు ప్రవర్తించాడు.

సీతమ్మ, బాబుని స్వంత బిడ్డలాగా ముద్దు చేయటం చూస్తుంటే ఒంటికి కారం రాసుకున్నట్లు వుంది లక్ష్మికి. బలవంతాన నిగ్రహించుకుంది. అయితే పిల్లాడిని చూసిన ఆనందంలో వారిలో వచ్చిన మార్పును గమనించలేదు. సీతమ్మ, రాజయ్యలు, ఒకపూట ఉండి సాయంత్రానికి తిరిగి వెళ్ళారు. రిలీఫ్‌గా ఊపిరి పీల్చుకుంది లక్ష్మి.

కొద్దిరోజులు పోయిన తర్వాత, ఏదో పనిమీద టౌన్‌కి వచ్చారు సీతమ్మ, రాజయ్యలు. ఇంతదూరం వచ్చి బాబుని చూడకుండా వెళ్ళటానికి మనసొప్పలేదు. సీతమ్మకి నెల తిరక్కుండానే మళ్ళీ వచ్చిన వాళ్ళని చూడగానే వళ్ళు మండిపోయింది లక్ష్మికి.

"నువ్వేమన్నా నా సొంత అక్కవా? ఏదో దూరపు చుట్టరికం. ఎప్పుడో ఏదో కాస్త సహాయం చేసినందుకు జిడ్డులాగా పట్టుకుని వదలడం లేదు. నీ నంగనాచి వేషాలు నాకు తెలియదనుకున్నావా? నా బిడ్డను నాకు దూరం చేయాలని ఎత్తులు వేస్తున్నావు" అన్నది లక్ష్మి.

"లక్ష్మీ!" నివ్వెరపోతూ అన్నది సీతమ్మ.

"గొడ్రాలి కళ్ళు గొడ్డళ్ళని, నీ పాపిష్టి చూపు సోకగానే నా బిడ్డకి జ్వరం వచ్చింది పోయినసారి. నా కోసం ఎంత ఖర్చు పెట్టి ఉంటావు? వడ్డీతో కలిపి పదివేలయి ఉంటుంది. ఇప్పుడే పారేస్తాను. ఇక నా ఇంటికి రావద్దు" లక్ష్మి చరచరా లోపలికి వెళ్ళి డబ్బు తీసుకుని వచ్చింది.

"లక్ష్మీ! నేను డబ్బుకోసం రాలేదు. భగవంతుడి దయవల్ల నా రెక్కల్లో ఇంకా సత్తువ ఉంది" అన్నది సీతమ్మ.

"వద్దా? సరే ఫో! మరీ మంచిది" డబ్బు తీసుకుని, బాబుని ఎత్తుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది. లక్ష్మి.

సీతమ్మ, రాజయ్య ఇంటికి తిరిగి వచ్చారు.

"నేను ఖర్చు చేసిన దానికి లెక్క కట్టింది కానీ, నేను తనకు చేసిన సహాయానికీ పిల్లాడి మీద చూపిన ప్రేమకూ విలువ కట్ట కలదా?" ఏడుస్తూ అన్నది సీతమ్మ.

"పోనీలేవే! ఆళ్ళ బిడ్డ. ఆళ్ళిష్టం. ఆడికీ మనకీ రుణం తీరిపోయిందనుకో!" అన్నాడు రాజయ్య.

"ఎట్లా అనుకునేదయ్యా! నా కన్న బిడ్డ కన్నా ఎక్కువగా చూసుకున్నాను. నిజంగా నా స్వంత పిల్లలు ఉన్నా అంత ప్రేమ కలిగేది కాదేమో! ఆడు ఇంకా ఈ ఇంట్లో తిరుగుతున్నట్లే ఉంది. ఏమూల చూసినా బిడ్డ జ్ఞాపకలే!" బాబు గుర్తొచ్చి సీతమ్మ కడుపులో నుంచి దు:ఖం పొంగి వచ్చింది. ఏడవసాగింది. రాజయ్య నిస్సహాయంగా చూశాడు.

రోజులు గడిచిన కొద్దీ సీతమ్మ నిరాసక్తగా అయిపోయింది. పనికి వెళ్ళటం మానుకుంది. ఉన్న దాంట్లోనే సరిపెట్టుకుందాం అనుకున్నాడు రాజయ్య. భార్యని ఏమీ అనలేదు. సీతమ్మ ఎప్పుడు ఏదో ఆలోచించుకుంటూ కన్నీళ్ళు పెట్టుకుంటూ ఉండేది.

రాజయ్యకి బయటికెళితే ఇంటి దగ్గర భార్య ఒక్కతే ఎలా ఉందో అని బెంగ. ఇంటికి వస్తే ఏదో దిగులు. సాయంత్రమయ్యేసరికి ఇద్దరికీ గుబులు గుబులుగా ఉండేది. అప్పుడు రాజయ్యకు ఓ ఆలోచన వచ్చింది. భార్యతో మాట్లాడాడు. అనేక తర్జనభర్జనల అనంతరం ఇద్దరూ అనాథ శరణాలయం వైపు అడుగులు వేశారు.

★

సుబ్బారావూ... సెల్‌ఫోనూ...



సుబ్బారావుది సెల్‌ఫోన్‌ది విడదీయరాని బంధం. మెలకువలోను, నిద్రలోను అది చేతిలో వుండాల్సిందే. ఆఖరుకు 'లండన్' వెళ్లినాసరే. మరీ అంత ఓవరాక్షన్ పనికిరాదురా అంటే వినడు. 'సరిగ్గా అదే సమయంలో ఎవరైనా ఫోన్ చేస్తే...నేను ఎత్తకపోతే పాపం ఫీలైపోరూ...' అని కవరింగ్‌లిస్తాడు. ఫోన్ చేతిలో పెట్టుకొనే నిద్రపోయే సుబ్బారావుని చూచి భార్యకు చికాకొస్తుంటుంది. మాంచి నిద్రలో వుండగా అది అకస్మాత్తుగా మోగుతుంది. ఆవిడేమో చీమ చిటుక్కుమన్నా లేచి కూర్చునే టైపు. సుబ్బారావేమో పిడుగులు పడ్డా గురకలు పెట్టే రకం. పక్కలో ఫోన్ మోగితే ఆయనగారిని లేపి సెల్లు చేతిలోపెట్టి మాట్లాడాక పక్కన పెట్టే డ్యూటీ ఆమెది. ఆ తర్వాత నిద్ర పట్టి చావక అతగాణ్ణి లోలోపల తిట్టుకుంటూనే వుంటుంది. అయితే తమ బంధువుల్లో సెల్లు సుబ్బారావుకి వున్న క్రేజ్ చూసి లోలోన మురిసిపోతుందనుకోండి. ఇదండీ సుబ్బారావు అండ్ సెల్‌ఫోన్ స్టోరీ. అయితే ఓ రోజు వీరి జీవితంలో సెల్‌ఫోన్ ఎంత పని చేసిందో చూడండి...

"హలో...నేనే నీ సుబ్బారావ్‌ని. ఏంటీ వినిపించడంలేదా! అలా ఆ వంటగదిలోంచి బయటకొచ్చి మాట్లాడు..సర్సరి...నేనే ఈ కటింగ్ మిషన్ పక్క నుంచి బయటకొస్తున్నా...ఆ ఇప్పుడు వినిపిస్తోందా! నేను చెప్పేది జాగ్రత్తగా విను. బీరువాలో పైఅరలో ఓ యాభైవేల రూపాయలు కవర్‌లో చుట్టి పెట్టాను. ఇప్పుడు మన కాంట్రాక్టర్ వస్తాడు. అతనికి ఆ డబ్బులిచ్చి పంపించు. అర్జంట్‌గా కావాలి. సరేనా" అంటూ ఫోన్ పెట్టేశాడు సుబ్బారావు.

అవతల భార్యకి ఒకటే టెన్షన్ పట్టుకొంది. భర్త చెప్పిన కాంట్రాక్టర్ ఎవరో, ఎలా వుంటాడో ఏమీ తెలియట్లా. అంత డబ్బు ముక్కూ మొహం తెలీని వాడి చేతిలో పెట్టడానికి ఆమెకు మనసొప్పట్లా. వెంటనే తిరిగి సుబ్బారావుకి ఫోన్ చేసింది.

"ఏవండీ...మీరు చెప్పిన కాంట్రాక్టర్ ఎవరో నాకు తెలీదుగదండీ. డబ్బు ఇవ్వడం ఎలాగా...." అని నసిగింది.

"ఓసి నా పిచ్చిమొద్దూ...దానికి అంత టెన్షనెందుకే. మంచిదైంది ఇప్పుడైనా నాకు ఫోన్ చేశావు...అతనోసారి మనింటికి భోజనానికి కూడా వచ్చాడు...పేరు గోవిందరావు...చూడ్డానికి చాలా ఫన్నీగా వుంటాడ్లే. అలాంటివాణ్ని ఈ ప్రపంచంలో ఎక్కడా చూసి వుండవు..." మెయిన్ రోడ్డుమీద నడుచుకుంటూ అలా పెద్దగా చెప్పుకుపోతూనే వున్నాడు సుబ్బారావు.

"అయ్యో...మనింటికొచ్చాడా? ఎప్పుడండీ..."

"ఎప్పుడేవిటే... రెండేళ్ల కిందట మన చంటిగాడి పుట్టినరోజు పార్టీకి వచ్చాడు...అప్పుడు వాడికి గుండులే. ఇప్పుడైతే అరగుండు...అంటే బట్టనెత్తి..."

"ఏవండీ...ఎప్పుడో రెండేళ్ల కిందట ఒకేఒక్కసారి చూసిన మనిషిని ఎలా గుర్తుపడతానండీ. అదీ పుట్టినరోజు పార్టీలో అంటున్నారు. పార్టీకి ఎంతో మంది వస్తుంటారు. పోతుంటారు. అందులో ఈ గుండు గోవిందరావును గుర్తుచేసుకోవడమంటే కొంచెం కష్టమేమో. పైగా అతగాడికి ఇప్పుడు బట్టనెత్తి కూడా అంటున్నారు. పోలికలు ఏ మాత్రం తప్పినా...ఇంతే సంగతులు అయిపోద్దిగదండీ..."

"య్యస్! నువ్వన్న పాయింటూ కరెక్టే. నీ సెల్లు సుబ్బారావుండగా దిగులెందుకు చెప్పు. గోవిందరావు బులుగు చొక్కా, తెల్ల ప్యాంటు వేసుకొన్నాడు. కుడిచేతికి స్టీల్ గడియారం వుంటుంది. బట్టనెత్తి. వంకరగా మూతిపెట్టి అదోలా నవ్వుతాడు. అప్పుడు పళ్లన్నీ బయటకొస్తాయి. ఇంకా నిముషానికో రెండుసార్లైనా బట్టనెత్తిమీద జుట్టు సవరించుకుంటుంటాడు...ఈ వివరాలు చాలనుకుంటా...యాభైవేల రూపాయలూ ఇవ్వడానికి...మరి వుంటానే" అంటూ ఫోన్ కట్ చేశాడు.

గోవిందరావును గుర్తుపట్టడానికి తను పూర్తి వివరాలు వెంటనే ఇవ్వగలిగినందుకు...తన ఫోన్‌ని ముద్దు పెట్టుకుని పని జరుగుతున్న సైట్‌లోకి వెళ్లాడు.

◆◆◆

అవతల సుబ్బారావు భార్య ఎంతో ఆనందంగా భర్తకి ఫోన్ చేయాలని చూస్తుంటుంది. కానీ నెంబర్ బిజీ అని వస్తుంటుంది. అలా చాలా సేపటివరకు ప్రయత్నించి చూడగా...చూడగా...అతని ఫోన్ కలుస్తుంది. ఆమె సంతోషంగా...

"ఏవండోయ్! మీరు చెప్పిన పని చేసేశానండీ...మీ కాంట్రాక్టరు గోవిందరావు లేడూ...వచ్చాడు. వస్తే మీరు చెప్పిన యాభైవేల రూపాయలూ ఇచ్చి పంపాను. అతను అచ్చంగా మీరు చెప్పినట్టే వున్నాడండీ...అయితే తమాషా ఏంటో తెల్సా. అసలు మీరు అలా ఫోన్ పెట్టేశారో లేదో..! ఇలా అయిదు నిముషాల్లో మన ఇంటి ముందు వాలిపోయాడండీ. మరీ సూపర్‌ఫాస్టుగున్నాడు సుమా. అతనితో కాస్త జాగ్రత్తగుండండి. ఎందుకైనా మంచిది..." అంటూ చెప్పుకుపోతోంది.

అవతల సుబ్బారావు గుండెల్లో సెల్‌బాంబు పేలినంత పనైంది. ఎందుకంటే తను చెప్పిన కాంట్రాక్టరు ఇంకా తన పక్కనే వున్నాడు. ఇంకా చెప్పాలంటే ఇద్దరూ అర్ధగంట నుంచి ఒకేచోట వున్నారు. ఇంతలోనే ఎవడో రావడం...తను చెప్పిన ప్రకారం డబ్బు నొక్కేయడం అన్నీ అయిపోయాయన్నమాట...

"అయ్యో! ఎంత పనిచేశావే...వాడింకా నా పక్కనే వున్నాడు..."

"అవునా! మరి మీరు చెప్పినవన్నీ సరిగ్గా వున్న వ్యక్తి వచ్చాడండీ. మీరు చెప్పినట్టు వాడిదీ బట్టనెత్తి. బులుగు చొక్కా, తెల్లప్యాంటు వేసుకున్నాడు. పైగా నిముషానికి రెండుసార్లు తన చేత్తో బట్టనెత్తిని సవరించుకున్నాడు. వంకరగా మూతి పెట్టి నవ్వాడు. ఇంకానేమో...నవ్వినప్పుడు...."

"పళ్లన్నీ బయటికొచ్చాయి...అంతేనా! ఇంకా ఏమైనా వుందా చెప్పడానికి. ఎవడికైనా నవ్వితే బయటికొచ్చేది పళ్లేనే పిచ్చి సన్నాసీ...అనవసరంగా యాభై వేల రూపాయలు ఎవడికో ధారపోశావుకదే....తిక్క సన్నాసి..."

"ఏవండోయ్! ఇది మరీ బావుంది. అలాంటివాడు వస్తాడు డబ్బు ఇమ్మని చెప్పిందీ మీరే. తీరా ఇచ్చాక వాడు కాదంటోందీ మీరే. తమాషాగా వుందా? మీరు అలవాటుకొద్దీ ఏ రోడ్డుమీదో ఈ వివరాలన్నీ పెద్దగా వాగి వుంటారు. వాడెవడో జాగ్రత్తగా విని వచ్చేశాడు...మీ తప్పుకు నన్ను నిందిస్తారే...మీ ఏడుపు మీరే ఏడవండి...వుంటా..."

అంటూ ఫోన్ పెట్టేసింది సుబ్బారావు భార్య. ఇక ఇవతల సుబ్బారావు మొహంలో నెత్తురుబొట్టు వుంటే ఒట్టు. దానికంతటికీ కారణమైన సెల్‌ఫోన్ మీద కోపం తన్నుకొచ్చింది. అంతే! కసిగా దాన్ని విసిరికొట్టాడు!!

- కె.అంజన

వారికోసం కాసేపు...

ఎప్పటిలాగే ఆమె కళ్లు దేనికోసమో తెగ వెతుకుతున్నాయి. కానీ ఆ వెతుకుతున్నది మాత్రం కనిపించట్లా. ఆమెకు వుండేకొద్దీ నీరసం వస్తోంది. ఇక దానిమీద ఆశలు వదులుకొంటుండగా కనిపించింది. అంతే ఆమె కళ్లు మెరిశాయి. వెంటనే ఆ బండి దగ్గరకెళ్లి కొని తీసుకెళ్లింది. మరి ఆఫీసునుంచి ఇంటికెళ్లగానే ఎదురొచ్చి చుట్టేసే తన చిన్నారికి మొక్కజొన్న పొత్తులంటే చాలా ఇష్టం. వాటిని కాల్చి ఉప్పు, నిమ్మరసం అద్ది ఇస్తే తింటుంటే చూడడం ఈ అమ్మకు ఇష్టం. అందుకే అంతగా వాటికోసం వెతికింది.

★★★

అతను ఉద్యోగ బాధ్యతల మీద పొరుగూరెళితే...ఎప్పుడూ ఏవో బొమ్మలు కొని తెస్తూనే వుంటాడు. ఈసారి తన ముద్దుల కూతురు కోసం రిమోట్ కంట్రోల్ కారు తీసుకెళదామనుకున్నాడు. అదీ పండుమిరపకాయ రంగుదే కావాలనుకున్నాడు. ప్చ్... దొరకలా. ఏవేవో రంగుల కార్లున్నాయి కానీ ఆ రంగు కారు మాత్రం లేదు. ఎంతో సమయం వెచ్చించి... ఎన్నో షాపులు తిరిగి దాన్ని సంపాదించాక గానీ శాంతించలేదు.

తమ కలల పంటలకోసం, ముద్దుల మూటలకోసం, గారాల పట్టీలకోసం ఇలా ఎన్నెన్నో కొనుక్కెళుతుంటాం. అన్నీ వారికోసమే. వారికిష్టమైనవే అనుకుంటాం. మనం ఏ టైముకి ఆఫీసు నుంచి ఇంటికెళ్లినా ఇలాంటివి తీసుకెళితే వారు సంతోషిస్తారనుకుంటాం. కానీ చిన్నారులకు కావాల్సింది తినుబండారాలు, ఆటబొమ్మలేనా! ఇంకేమీ అవసరం లేదా! వారి చిన్ని మనసులు ఇంకేం కోరుకోవా? అంటే చాలానే వున్నాయి. అవేవీ మార్కెట్లో దొరకవు. అసలు వాటిని మనం కొనలేం కూడా. మనంతట మనమే అందించాల్సినవి. చిన్నారులతో కాసేపు గడపడం, ప్రేమగా మాట్లాడడం, ఆరోజు జరిగిన విషయాలు చెప్పించుకోవడం, వారు ఆడిన ఆటలు...పాడిన పాటలు తెల్సుకోవడం, నేస్తాలతో అయిన పోట్లాటలు వినడం...వంటివన్నీ చేయాలి. వీటిని కేవలం మనంతట మనమే వారికి ప్రేమగా ఇచ్చుకోవాల్సినవి.

కొంత సమయం అంటే...

వారితో కొద్దిసేపే అయినా పూర్తిగా వారికోసమే వెచ్చించాలి. మనం మన పనులు చేసుకుంటూ వారినో మాట మాట్లాడించడం కాదు. క్రమశిక్షణ వంకతో వారిని దూరంగా వుంచడం కాదు. పిల్లలకు గారాం ఎక్కువౌతుందని తక్కువగా మాట్లాడుతూ ఆజ్ఞాపించడం కాదు. అచ్చంగా వారికోసమే అర్ధగంటో...గంటో...రెండు గంటలో కేటాయించాలి. మీ మనసులో వున్న ప్రేమనంతటినీ ప్రకటించాలి. చిన్నారులను దగ్గరకు తీసుకోవడం...ముద్దాడడం... చేతిలో చెయ్యి వేసి కళ్లలోకి చూస్తూ అభిమానంగా మాట్లాడడం, చిన్న చిన్న ఆటలు ఆడడం, కలిసి బొమ్మలేయడం, వారికిష్టమైన వంటకాన్ని వారి సాయం తీసుకొని వండిపెట్టడం, ఓ కథ చెప్పడం, పాఠం చదివించడం... వారినెంతో సంతోషపరుస్తాయి. వాళ్ల బట్టల ర్యాక్ సర్దడం, ఇల్లు సర్దడంలో వారి సాయం తీసుకొంటూ మాట్లాడండి. వారిని మనస్ఫూర్తిగా మాట్లాడనివ్వండి. ఆ అవకాశం ఇవ్వండి. నేస్తాల గురించి, మాస్టార్ల గురించి, తోబుట్టువుల గురించి వారి అభిప్రాయాలను ధారాళంగా చెప్పనివ్వండి. ఏదో యధాలాపంగా వినివదిలేయకుండా శ్రద్ధగా వినండి. నాలుగు మంచి మాటలు, నైతిక విలువలు నేర్పడానికిదే సరైన సమయం. వారు హ్యాపీ మూడ్‌లో వుండగానే చెప్పేయండి. అలాంటి సందర్భాల్లోనే తమకు బాధగా అనిపించినవి, ఇబ్బంది పెట్టిన అంశాల గురించి అమ్మతో, నాన్నతో చెప్పుకోడానికి ఇష్టపడతారు. యుక్తవయసు వచ్చాక కూడా దాపరికాలు, దురలవాట్లు లేకుండా ఆరోగ్యకరంగా ఎదుగుతారు.

అంతేకానీ! 'వారికిష్టమైనవన్నీ కొనేశాంకదా. మనం వారితో గడపకపోతేనేం. వారికేం తక్కువ చేయలేదుకదా' అనుకోకూడదు. కేవలం కోరుకున్నవి కొనివ్వడంతోనే వారి మనసు సంతోషపడదు. మీ సాహచర్యాన్ని, మీ స్పర్శను, మీ స్వరాన్ని కోరుకుంటుందని మరవకండి. మీరు కొనిచ్చిన వస్తువులు, తినుబండారాలకన్నా...మీరు పంచిన ప్రేమనే వారు మనసులో పదిల పరచుకుంటారని విస్మరించకండి. అవసరమైనప్పుడు చిన్నారులు చదివే స్కూళ్లకెళ్లడం, ఇంటి పనుల్లో వారిని భాగస్వాములను చేయడం... ఎంతైనా అవసరం. ఇవన్నీ వారి వ్యక్తిత్వాన్ని రూపుదిద్దడానికి ఉపకరించేవే.

- కె.చరిత

చేసేద్దాం

ఊలు కోడిపిల్ల

పిల్లలూ మీకు కోడిపిల్లలంటే చాలా ఇష్టమంటకదా. అందుకే మీకు కోడిపిల్ల బొమ్మ చేయడమెలాగో నేర్పిద్దామనుకుంటున్నాం. మరి రెడీనా.

ఏమేం కావాలంటే... ఊలు, అట్టముక్క, కత్తెర, తెల్లటి చార్టు, పూస, టూత్‌పిక్స్.

ఎలా చేయాలంటే... ముందుగా మీకు ఏ రంగు కోడిపిల్ల కావాలో ఆ రంగు ఊలు తీసుకోండి. లేదా మీ ఇంట్లో వున్న ఊలైనా పరవాలేదు. తర్వాత మీ నోట్‌బుక్కులకు వుంటుందే అట్ట. దాన్ని తీసుకోండి. ఎంత సైజు కోడిపిల్ల కావాలంటే ఆ సైజులో అట్టముక్కను గుండ్రంగా కత్తిరించాలి. మరీ పెద్దదైతే ఊలు ఎక్కువ పడుతుంది. అందుకని మీ చెల్లాయి గాజు తీసుకొని ఆ సైజు అట్టముక్క కత్తిరించండి. తర్వాత దీనికంటే చాలా చిన్న సున్నా గీసి కత్తిరించుకోండి. వీటిలో పెద్దది కోడిపిల్ల శరీరం, చిన్నది తల. ఇప్పుడు ఈ అట్టముక్క మధ్యలో రంధ్రం పెట్టండి. బొమ్మలో లాగా. బొమ్మలో చూపించినట్టుగా దీని చుట్టూ ఊలు చుట్టండి. తర్వాత నాల్గవ బొమ్మలోలాగా అట్టమీద చుట్టిన ఊలు వుండను గుండ్రంగా తిప్పుతూ కత్తెరతో మధ్యకు కత్తిరించండి. జాగ్రత్తగా ఊలును బయటకు తీసి మధ్యలో ముడివేయండి గట్టిగా. అంతే ఊలు బంతి రెడీ అయిపోతుంది. ఇలాగే చిన్న అట్టముక్కతో కూడా చేయాలి. అప్పుడు చిన్న ఊలు బంతి సిద్ధం. ఇవి రెంటినీ కలిపి అదే రంగు ఊలుతో ముడివేయాలి. ఎలాగంటే పెద్ద బంతిమీద చిన్న బంతిని వుంచి ముడివేయాలి. ఇప్పుడు కోడి ముక్కు కావాలి కదా. చార్టు తీసుకొని బొమ్మలో చూపించినట్టు గుండ్రంగా కత్తిరించండి. దాన్ని కోన్‌లాగా అతికించండి. అంతే ముక్కు రెడీ. ఇక కన్ను కావాలి కదా. చిన్న చార్టు ముక్కను కత్తిరించి దాని మీద పూస వుంచి సూది దారంతో ముడివేయండి. అంతే కన్ను రెడీ. ఇది కోడిపిల్ల తలకు సరిపోయేలా వుండాలి. మరీ పెద్దగా వున్నా, మరీ చిన్నగా వున్నా బాగుండదు. ఈ విషయంలో మీ పెద్దల సలహా తీసుకోవచ్చు. ఇప్పుడు టూత్‌పిక్స్, అట్టముక్క ఉపయోగించి కోడి కాళ్లు తయారుచేసి పొట్ట భాగంలో గుచ్చాలి. అంతే కోడి పిల్ల రెడీ. దీన్ని మీ టేబుల్‌మీద పెడితే నిజమైన కోడిపిల్లే వచ్చి అక్కడ నిలబడిందా అనుకుంటారు చూసినవారు. మరి చేసేస్తారా!



ఏడు తేడాలేంటబ్బా...

బుడుగులూ...ఇక్కడ రెండు కప్పలున్నాయా! చూడ్డానికి ఒకేలా వున్నాయా!! కానీ ఏడు తేడాలున్నాయర్రా. మీరు వాటిని చిటికెలో కనిపెట్టాలి. లేకపోతే కప్పగారికి కోపం వస్తుంది. బెక బెకమని అరిచేస్తుంది. దానికి ఆ చాన్స్ మనం ఎందుకివ్వాలి?



చుక్కలు కలిపేస్తే పోలా

నేర్చుకుందామా



F	O	X	O	S	K	T	N
A	E	X	B	E	A	R	P
B	E	T	U	D	A	H	L
F	C	I	R	R	Z	E	I
M	A	G	B	A	K	N	O
N	T	E	I	C	T	G	N
S	Z	R	U	A	O	G	T
K	N	D	K	D	K	W	E

జవాబు: FOX, BEAR, CAT, TIGER, RAT, LION, DOG, DUCK, ZEBRA, HEN

జంతువులన్నీ ఎక్కడబ్బా...

హాయ్ నేస్తాలూ... పై బాక్సులో బోలెడన్ని అక్షరాలున్నాయికదా. వాటిలో కొన్ని జంతువులు దాక్కున్నాయట్రా. ఎందుకంటే! మిమ్మల్ని ఆటపట్టించడానికి. మీరేం చేస్తారంటే వాటిని గుర్తించి సున్నా చుట్టండే. అడ్డంగానో, నిలువుగానో, వంకరగానో ఎలాగైనా ఫరవాలా. గుర్తించడం ముఖ్యం. మరి ఆపనిలో వుండండీ.

ఏమేం జంతువులున్నాయి?

ఫ్రెండ్స్! ఇక్కడో విచిత్రమైన ప్రాణి వుందికదా. ఇందులో కొన్ని జంతువుల శరీరభాగాలున్నాయి. అవి ఏమేంటో చెప్పుకోండి చూద్దాం.





కలిసి గూటికెళ్లాలంటే...

చిన్నారులూ... ఇదిగో ఇక్కడ రెండు పక్షి పిల్లలు షికారుకొచ్చాయి. కాకపోతే రెండూ అలా ఆడుకుంటూ విడిపోయాయి. ఇప్పుడు రెండూ కలిసి గూటికెళ్లాలనుకుంటున్నాయి. మరి దారి కనుక్కోండీ...

మాటల కోట - 18

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2		3		4		5
	■		■		■		■	
6	7	■	8	■	9	■	10	
■	11	12	■	13		14		■
15	■	16		■	17		■	18
■	19		■	20	■	21	22	■
23		■	24	■	25	■	26	27
	■	28	■	29	■	30	■	
31								

నిలువు

1. ఉపాధి హామీ పథకాన్ని దేశంలోనే అత్యుత్తమంగా వినియోగించుకున్న రాష్ట్రం (3)
2. తేరు (2)
3. ఈరోజు కాదు ముందు (2)
4. సన్నదనం (2)
5. కీర్తిశేషులయిన బెంగాలీ మార్క్సిస్టు మహా నాయకుడు దాస్‌గుప్తాకు ముందు కిందనుంచి (3)
7. కిందనుంచి పదునైన అంచు (2)
10. అజ్ఞాతవాసంలో పాండవులు తమ ఆయుధాలను దాచి పెట్టిన చెట్టు (2)
12 బూడిద (3)
14. ఎప్పుడన్నా (3)
19. తెలంగాణ ప్రాంత వాడుక బాధ కింద నుంచి (2)
22. కింద నుంచి దాక్కొని (2)
23. దేవాలయం వాడుకలో (3)
27. చాలా మంది మేస్త్రుల్లో దూరంగా ఉన్న ఒకరిని చూపిస్తూ చెప్పండి (3)
28. మానవ శరీరంలో ముఖ్యమయిన మూడు భాగాల్లో మొండెము, కాళ్లు-చేతులు కాక మిగిలినది (2)
29. సంస్కృతం మాతకు తెలుగుసేత (2)
30. పోకిరి నాన్న (2)

అడ్డం :

1. అసమర్థుడి జీవనయాత్రను పట్టిచూపిన శతజయంతి చంద్రుడు (9)
6. ఇది గాంచకపోయినా కవి గాంచునని నానుడి (2)
8. అవునని ఒకే దీర్ఘాక్షరంతో చెప్పండి (1)
9. ఒకే దీర్ఘాక్షరంతో ఒకే చెప్పండి (1)
10. శ్రీశ్రీ నిర్వహించిన ప్రశ్నలు- జవాబులుకు పొట్టిదనం అటునుంచి (2)
11. కార్యం వాడుకలో (2)
13. ఇప్పుడు బాబాయికి పూర్వపు పిలుపులో తొలి అక్షరం. క్+అ (1)
14. కొన్ని పల్లెల్లో అమ్మాయిని పొట్టిగా ఇలా పిలుస్తారు (2)
15. 13 అడ్డం మధ్యమ, అక్కాలో రెండో సగం (1)
16 మరణశిక్ష పడితే తీసేది (2)
17. ప్రత్యామ్నాయం, ఇంకొకటి (2)
18. 15 అడ్డం కొనసాగింపు. అక్కాయి పిలుపులో మూడింట చివర (1)
19. కోపం ప్రదర్శించటం. జంట పదాల్లో అటునుంచి ఒకటి చాలు (2)
20. మహేష్‌బాబు సూపర్‌హిట్ మూడింట తొలి భాగం (1)
21. దున్నటం (2)
23. గుండ్రటిది దారి మార్చింది (2)
24. కిరికిరి అంటే లోపూచి వ్యవహారమని. ఇక్కడ మాత్రం మొదటిది చాలు(1)
25. 24 అడ్డంలో రెండోదో, నాలుగోదో రాసేస్తే సూపర్‌హిట్ కొట్టేసినట్లే (1)
26. ఆజ్ఞ రెండో సగం మార్పుతో పైగా అటు నుంచి ఇటు (2)
31. మనసున మల్లెల మాలలూపిన కవివరేణ్యుడు (9)

మాటలకోట - 17 జవాబు

1 రొ	య్య	2 ల	3 బు	4 ట్ట	■	5 వి	దే	6 శీ
ద	■	7 త	రు	గు	■	రి	■	త
■	8 లే	■	జు	■	9 జు	■	10 జ	లం
11 దా	ఖ	12 లా	■	13 వు	లా	■	మ్ము	■
రి	■	14 ఘ	15 నం	■	యి	16 రే	■	17 ఆ
ద్ర్య	■	18 వం	ద	నం	■	19 ఖా	20 కీ	లు
21 రే	22 డు	■	నం	■	23 క	చి	లు	■
24 ఖ	న	25 నం	■	26 దో	■	త్రం	■	27 వి
■	28 అ	జ	రా	మ	రం	■	29 నె	య్యం



నక్క దురాశ

అదో దట్టమైన అడవి. అక్కడ ఒక నక్క వుంది. దానికి పరమ బద్ధకం. ఆఖరికి వేటాడ్డానికి కూడా. ఎప్పుడు చూచినా అలా పండుకుంటుంది. మరి ఆహారం ఎక్కడినుంచి వస్తుంది? దానికి ఓ ఉపాయం వుంది దాని దగ్గర. ఎప్పుడూ పొదల వెనక మాటు వేస్తుంది. ఎవరైనా వేటగాడు అటుగా వచ్చాడూ అంటే వాడిని వదలదు. వెనకాలే పోతుంది. ఏదో ఒక పొదలో కదలక మెదలక వుండిపోతుంది. అతను ఏదైనా జంతువుని వేటాడాక...దాన్ని తీసుకొని గుట్టమీద పెట్టి చెరువులో చేతులు కడుక్కోడానికి వెళ్తాడుకదా. సరిగ్గా అప్పుడు ఆ జంతువును నోట కరుచుకుని వెళ్లిపోతుంది నక్క. దాన్ని నాలుగైదు రోజులపాటు తింటుంది. ఇక రోజంతా నిద్ర, విశ్రాంతి. అంతకు మించి మారు పని వుండదు. అలా కష్టపడకుండా బతకడమంటే దానికి చాలా ఇష్టం.

ఇలా రోజులు బాగానే గడిచిపోతుండగా ఓసారి ఏమైందంటే... ఓ వేటగాడు అడవిలోకి వచ్చాడు. అతని దగ్గర విల్లంబు, బాణాలు వున్నాయి. వాటితోనే ఓ పందిని కొట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. చాలాసేపు కాపుకాశాక బాణం వేశాడు. దానికి కొద్దిగా గాయమైందిగానీ దొరికిపోయేంత కాదు. గాయపడ్డ పందిని పట్టుకోవడం బహు కష్టం. అదే జరిగిందిక్కడ. పందికి వేటాడికి మధ్యన హోరాహోరీగా పోరు జరిగింది. అందులో పంది, వేటగాడు ఇద్దరూ గాయపడ్డారు. పొదల వెనక నక్కిన నక్కకు ఇదంతా ఉత్కంఠభరితంగా వుంది.

పంది, వేటగాడు ఇద్దరూ చనిపోతే కనుక తనకు బోలెడంత సంతోషం. పదిపదిహేను రోజులదాకా ఆహారం కోసం వెతుక్కోనక్కర్లేదు. రెండు శరీరాలను తన గుహకు తీసుకెళితే చాలు. ఇద్దరూ చనిపోయే క్షణం కోసం కనురెప్పలు వేయడం కూడా మరిచి చూస్తుండిపోయింది నక్క. అది ఊహించినట్టుగానే పంది, వేటగాడు ఇద్దరూ ఒకరినొకరు తీవ్రంగా గాయపరచుకొని ప్రాణాలు వదిలేశారు. పొద్దున్నే లేవగానే తన తోక తనే తొక్కుకొని వుంటాననుకొంది నక్క సంతోషంగా. కానీ దగ్గరకెళ్లాలంటే ఏదో భయం. ఒకవేళ పంది బతికున్నా, వేటగాడిలో కొస ప్రాణమున్నా నక్కకు మూడుతుంది. అందుకే ఓపిగ్గా గంటసేపు అలా వేచి చూసింది. ఎంతకీ కదలిక కనిపించలా. ఇక ధైర్యం చేసి శవాల దగ్గరకెళ్లింది నక్క.

పంది మాంచి కండ పట్టి వుంది. దాన్ని అలా చూడగానే నోరూరిపోయింది నక్కకు. ఇక వేటగాడి సంగతి చెప్పేదేముంది? రోజూ వేటాడి జంతువులను తిన్న శరీరం కదా! బలిష్టంగా వుంది. నోట్లో లాలాజలం కారిపోయింది. కానీ పందిమాంసం తిని చాన్నాళ్లవడంతో...ముందు దాన్ని తినాలని నోరు తెరిచింది. నోటి నిండా మాంసం పీక్కుందామనుకుంటుండగా...దాని కళ్లకు వేటగాడి చేతిలోని విల్లంబు, బాణం కనిపించాయి.

ఎండిపోయిన చర్మంతో చేసిన నారి వాసన దానికి వింతగా అనిపించింది. 'పంది, వేటగాడిని ఎప్పుడైనా తినొచ్చు. అసలు ఈ నారి మాంసం ఎలా వుంటుందో! ఎప్పుడూ రుచి చూడనేలేదు' అనుకుంటూ అక్కడికెళ్లింది. నారిని కొరకబోయింది. కానీ దాని వల్ల గాలా. గాట్టిగా నోటితో పట్టుకొని లాగింది. ఊహూ...ఇంకా గాట్టిగా లాగింది. ఊహూ... రాలా. ఇంకా గా..ట్టి...గా లాగింది నోటితో. అప్పుడు జరగకూడనిది జరిగిపోయింది. వింటికి ఎక్కుపెట్టి వున్న బాణం వచ్చి నక్క పొట్టలో దిగబడిపోయింది. అంతే క్షణాల్లో నక్క ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. పంది మాంసం దొరికితే చాలనుకొన్న నక్కకు వేటగాడి మాంసం కూడా దక్కింది. అంతటితో సంతృప్తి పడక...ఎండు తోలు కోసం దురాశపడితే చివరికి ప్రాణాలే పోయాయి. అందుకే అంటారు 'దురాశ దుఃఖానికి చేటు' అని.

-సాహిల్

సంగీతం... మాలో సగం...



ఈ జీవులను చూస్తుంటే ఏమనిపిస్తోంది? మనమేదో సంగీత ప్రపంచంలోకి అడుగెట్టినట్టుందా!

కర్ణుడు కవచ కుండలాలతో పుట్టాడని పురాణాల్లో చదువుకున్నాం. ఇవి కూడా కర్ణుడు లెవల్లో ఇలా సంగీత వాద్య పరికరాలతో...అచ్చంగా సంగీతం కోసమే పుట్టేశాయా ఏంటి? అనిపించకమానదు.

నిజమే మరి! ఏ ఒక్కప్రాణినైనా చూడండి!! తేలు, ఒంటె, తాబేలు, ఏనుగు, కప్ప, సీహార్స్, పేడ పురుగు...అన్నీ వేటికవే...చక్కగా ఆ పరికరాలను తమలో భాగంగా చేసేసుకున్నట్టు అనిపిస్తుంది.

మనల్ని ఇన్ని ఆలోచనలకు పురికొల్పిన నెట్‌బ్రహ్మను అభినందించకపోతే ఏంబావుంటుందీ....